తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
సోమవారం 30 డిసెంబర్ 2024


# శాంతిభద్రతలలో కరన్ కోట్ పోలీస్ స్టేషన్ సక్సెస్

-ఏడాదికాలంగా 290 కేసులు నమోదు

-అత్యధికంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులే

-వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి




**తాండూర్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి:-** శాంతిభద్రతల విషయంలో సక్సెస్ అయ్యామనే సంకేతాలు తాండూర్ మండలం కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కనిపిస్తున్నాయి. 2024 సంవత్సరంలో నమోదైన కేసుల వివరాలను ఆదివారం రోజు మీడియాకు తెలియజేశారు. ఏడాదికాలంగా వివిధ కేసులను పరిశీలించిన ఎస్సై విఠల్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశానుసారం శాంతిభద్రతల విషయంలో సక్సెస్ అవడానికి ప్రజలసహకారం ఉందన్నారు. కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 సంవత్సరానికి గాను 290 కేసులు నమోదైనట్లు కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన 19 దొంగతనం కేసులలో రూ 14 లక్షల అరవై నాలుగు వేల నగదును దోచుకెల్లారని చెప్పారు. దొంగతనం కేసులను నమోదు చేసుకున్న అనంతరం నేరస్తుల నుండి రూ 10 లక్షల 17వేల నగదు ను రికవరీ చేయగలిగామన్నారు. నమోదైన 19 దొంగతనం కేసులలో 70 శాతం మేరకు పురోగతి సాధించామన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల విషయంలో 20 కేసులు నమోదు అయినట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదంలో ఏడు మంది మృతి చెందగా 17 మంది గాయలకు గురైనట్లు నమోదు చేశామన్నారు. అదేవిధంగా 25 మిస్సింగ్ కేసులు నమోదు కాగా 23 కేసులను ట్రేస్ చేశామని వెల్లడించారు. 20 పేకాట కేసులు నమోదు చేశామన్నారు. ఎక్సైజ్ శాఖ పరిధిలోని 11 కేసులు సివిల్ సప్లై ఈ పాగంలో తాసిల్దార్ పరిధిలో మరో 2 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. మరో 11 కేసులు అక్రమంగా ఇసుక తరలిస్తూన్న వారిపై నమోదు చేసినట్లు చెప్పారు. అత్యధికంగా మద్యం సేవించి (డ్రంక్ అండ్ డ్రైవ్ ) వాహనాలు నడిపిన వారిపై 253 కేసులు నమోదయినట్లు చెప్పారు. బాల కార్మికులను పనులు పెట్టుకున్నందుకుగాను నాలుగు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. అధిక లోడుతో వెలిచిన వాహన ధరలపై నాన్ ఎఫ్ ఆర్ ఐ కింద 25 కేసులు నమోదు చేసినట్లు వివరించారు. ఈనెల 31 అర్ధరాత్రి నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై సీరియస్ గా తీసుకుంటామని ఎస్సై ప్రకటించారు. పోలీస్ శాఖ అధికారుల సూచనలను పాటించి శాంతి భద్రతలకు సహకరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల యువకులు ప్రజలు నూతన సంవత్సరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# సంక్రాంతికే రైతు భరోసా

- కానీ వాళ్లంతా అనర్హులేనట..!
- కేబినెట్ సబ్ కమిటీ ఏం నిర్ణయించిందంటే
- సంక్రాంతికే రైతు భరోసా ఇవ్వాలని మంత్రి వర్గం సబ్ కమిటీ సమావేశంలో తీర్మానం
- రైతు భరోసా ఎవరికి ఇవ్వాలని, ఎవరికి ఇవ్వొద్దనే దానిపై ఫోకస్
- రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ ఎలాంటి రిపోర్ట్ ఇస్తుందనేది ఆసక్తి



**హైదరాబాద్**

రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. సంక్రాంతికి రైతుభరోసా నిధులు విడుదల చేస్తామని ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. ఆ దిశగా స్పీడ్ పెంచుతోంది. దానిలో భాగంగానే.. రైతు భరోసాపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ మరోసారి సమావేశమైంది. సచివాలయంలో జరిగిన ఈ భేటీకి సబ్ కమిటీ సభ్యులు శ్రీధర్‌బాబు, - మిగతా2లో

## కాలువలు పూర్తి చేసి

## చెరువు, కుంటలకు, పంట పొలాలకు

# సాగునీరు విడుదల చెయ్యాలి

## మల్లన్న సాగర్ నీరు గ్రామాలకు వెళ్లే కాలువ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**ప్రజా జ్యోతి, దుబ్బాక**

మల్లన్న సాగర్ లో పుష్కలంగా నీళ్ళున్నా, రైతులకు నీళ్లు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు లోని దుబ్బాక ప్రధాన కాలువ పనులు దుబ్బాక మండలంలో అసంపూర్తిగా నిలిచిపోగా ఆయన పరిశీలించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ హయాంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మొదలు కొని మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల వరకు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు.. దుబ్బాక నియోజకవర్గంలోని మల్లన్న సాగర్ జల బాండాగారంగా ఉందన్నారు.తిరిగి అధికారం లోకి వొస్తే వెంటనే కాలువ పనులు పూర్తి చేసి సాగునీళ్లు అందించేవాళ్ళమన్నారు.. ఎమ్మెల్యే గా గెలువగానే ఏడాది నుండి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ల నుండి ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేలా భూసేకరణ చేసి, కోర్టు కేసులు పరిష్కరించి పిల్లకాలువలు పూర్తి చేయాలని, ప్రభుత్వం కు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అసెంబ్లీ లో సైతం దుబ్బాక నియోజకవర్గ సమస్యలపై మాట్లాడినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదన్నారు దుబ్బాక నియోజకవర్గం లో కాలువల నిర్మాణం పక్కన పెట్టి హైదరాబాద్ కు నీళ్లు తీసుకోవడానికి పనులు చేపడుతున్నారని, వీరికి రైతుల మీద - మిగతా2లో

## ట్రయాంగిల్ లవ్ స్టోరీలో ట్విస్టులే..ట్విస్టులు

**నిజామాబాద్ :** కామారెడ్డిలో ఎస్సై, లేడీ కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ ట్రయాంగిల్ సూసైడ్ ఇష్యూలో సంచలన నిజాలు బయటపడ్డాయి. ఎస్ఐ, లేడీ కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ మిస్సింగ్, సూసైడ్ ఘటన కామారెడ్డి జిల్లాలో కలకలం రేపుతోంది. భిక్కనూరు ఎస్సై సాయి కుమార్, బీబీపేట పీఎస్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ శ్రుతి, బీబీపేట సహకార సంఘంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న నిఖిల్ అనే యువకుడు ఒకేసారి కనిపించకుండా పోయారు. వీరిలో శ్రుతి, నిఖిల్ మృతదేహాలను సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువులో గుర్తించారు. కామారెడ్డి మిస్టరీ డెత్స్ కేసులో కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. భిక్కనూరు ఎస్సై సాయికుమార్, లేడీ కానిస్టేబుల్ శ్రుతి, బీబీపేటకు చెందిన యువకుడు నిఖిల్ రెండ్రోజుల క్రితం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువులో శవాలై తేలిన సంగతి తెలిసిందే. ఈ ముగ్గురు నీళ్లలో మునగడంతోనే చనిపోయినట్లు పోస్టుమార్టం రిపోర్టులో వెల్లడైంది. నీటిలో ఊపిరాడక మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. ముగ్గురి శరీరాలపై ఎటువంటి గాయాలు లేవని పోస్టుమార్టం నివేదికల్లో వెల్లడైనట్లు తెలిసింది. అయితే, ముగ్గురూ కలిసే చనిపోయారా? లేకుంటే ఒకరు సూసైడ్‌కు ప్రయత్నిస్తే కాపాడేందుకు యత్నించి మిగిలిన ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారా..? అనే విషయంపై పోలీసులు విచారణ ప్రారంభించారు.చెరువు కట్టపై దొరికిన సెల్‌ఫోన్లే ఈ కేసులో కీలకంగా మారాయి. ముగ్గురి సెల్‌ఫోన్లు ఈనెల 25న మధ్యాహ్నం 1.26 గంటలకు స్విచాఫ్ అయినట్లు నిర్ధారించారు. అదే సమయంలో నీటిలో మునిగి చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. వారి కాల్‌డేటా, వాట్సప్ చాటింగ్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు. శ్రుతి, నిఖిల్‌ల మధ్య సూసైడ్‌పై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. 'నేను సూసైడ్ చేసుకుంటానంటే… నేను చేసుకుంటానని.. కాదు కాదు ఇద్దరం కలిసే చేసుకుందాం' అంటూ ఇరువురి మధ్య ఆత్మహత్యపై చాటింగ్ ఉన్నట్లు సమాచారం. వీరిద్దరూ ఎస్సై సాయి కుమార్‌తోనూ పలు విషయాలపై చర్చించినట్లు తెలిసింది.ఈ కేసులో ప్రత్యక్ష సాక్షులు, కీలక ఆధారాలు లేకపోవడంతో సాంకేతికత సాయంతో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. భిక్కనూరు పీఎస్ నుంచి అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వరకు దారి పొడవున ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పోలీసులు సేకరించారు. ఎస్సై సాయి కుమార్ చెందిన మూడు సెల్‌ఫోన్లలో రెండు అన్‌లాక్ కాలేదని వెల్లడించారు. అన్‌లాక్ అయిన ఫోన్‌లోని వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. 2018 బ్యాచ్ పోలీసుల నుంచి ఎస్సై సాయికుమార్ నడవడికపై కూడా వివరాలు సేకరిస్తున్నారు. ఆయన భార్య మహాలక్ష్మి, తల్లిదండ్రుల స్టేట్‌మెంట్ రికార్డు చేయనున్నారు.ఒడ్డున వారి వస్తువులు కనిపించడంతో పోలీసులు చెరువులో బుధవారం రాత్రి వరకు గాలింపు చేపట్టారు. అర్ధరాత్రి సమయానికి శ్రుతి, నిఖిల్ మృతదేహాలను బయటకు తీశారు.ఎస్ఐ సాయికుమార్, కానిస్టేబుల్ శృతి మధ్య వివాహేతర సంబంధం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ విషయం ఇంట్లో తెలియడంతో ఎస్ఐ భార్య పుట్టింటికెళ్లిపోయిందని, అప్పటి నుంచి ఎస్ఐ ఫ్యామిలీలో ఘర్షణలు మొదలైట్లు స్థానికుల నుంచి సమాచారం సేకరించారు. అయితే కానిస్టేబుల్‌తో విషయం తేల్చుకోవాలని ఎస్ఐకి భార్య కండీషన్ పెట్టిందని, దీంతో ఆ విషయం మాట్లాడుకునేందుకు అడ్లూరు ఎల్లారెడ్డి చెరువు దగ్గరికి వచ్చినట్లు తెలిపారు. ఎస్ఐ సాయికుమార్, కానిస్టేబుల్ శృతి, ఆపరేటర్ నిఖిల్ సమస్య పరిష్కారం కాకపోవడంతో ముందుగా కానిస్టేబులో చెరువులో దూకింది. ఆ వెంటనే కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ దూకడంతో.. భయపడి ఎస్ఐ కూడా చెరువులో దూకేశాడని దర్యాప్తులో తేలినట్లు పోలీసులు తెలిపారు. ఈ ముగ్గురు ఒకేసారి మృతి చెందడం రాష్ట్రవ్యాప్తంగా సంచలంగా మారింది. జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆధ్వర్యంలో ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

## 10 లక్షల విజిటర్స్ వీసాలు..

**ముంబై :** రికార్డు స్థాయిలో విజిటర్స్ వీసాలు సహా మొత్తం పది లక్షలకుపైగా వలసేతర వీసాలను భారతీయులకు జారీచేసినట్టు న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ప్రకటించింది. వరుసగా రెండో ఏడాది భారతీయులే టాప్‌లో నిలిచినట్టు పేర్కొంది. అలాగే, ఉన్నత విద్య కోసం తమ పౌరులను అమెరికాకు పంపిన దేశాల వరసలోనూ భారత్ మొదటి స్థానంలో నిలిచిందని తెలిపింది. ఈ ఏడాది 3,31,000 మంది విద్యార్థులను భారత్ పంపినట్టు పేర్కొంది. 2008/2009 తర్వాత ఈ స్థాయిలో విదేశీ విద్యార్థులు అమెరికాకు రావడం ఇదే మొదటిసారి.అంతేకాదు, వరుసగా రెండో ఏడాది అత్యధికంగా గ్రాడ్యుయేట్లను అమెరికాకు పంపిన ఘనతను కూడా భారత్ సొంతం చేసుకుంది. ప్రస్తుతం అమెరికాలో రెండు లక్షల మంది (19 శాతం) భారతీయ గ్రాడ్యుయేట్లు ఉన్నారు. విద్య తర్వాతి స్థానంలో పర్యాటకం, వ్యాపార అవసరాల కోసం భారతీయులు తమ దేశాన్ని సందర్శిస్తున్నారని అమెరికా కాన్సులేట్ తెలిపింది. గత నాలుగేళ్లలో అమెరికాకు వెళ్లే భారతీయ పర్యటకుల సంఖ్య ఐదు రెట్లు పెరిగి.. 20 లక్షలకు చేరిందని వెల్లడించింది. 2023లో 11 నెలలతో పోల్చితే.. ఈ ఏడాది అదే కాలానికి పెరుగుదల 26 శాతమని తెలిపింది.ఇప్పటికే అమెరికాలో భారత్‌కు చెందిన నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాదారుల 50 లక్షల మంది ఉన్నారని, రోజూ ఈ వీసాలను వేలల్లో జారీ చేస్తున్నామని పేర్కొంది. ఇదే సమయంలో హెచ్-1బీ వీసా పునరుద్ధరణ పైలట్ విధానం మంచి ఫలితాలను ఇచ్చిందని అమెరికా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

## సినిమాలు అలా తీయడం సాధ్యమేనా



**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డితో చిత్ర ప్రముఖుల భేటీ విఫలం అనే చెప్పాలి. వారు కోరుకున్నది జరక్కపోగా కొత్త ఆంక్షలు మోపి పంపారు . అయితే రేవంత్ రెడ్డి చెప్పినట్లు సినిమాలు తీయడం సాధ్యమేనా అనే ప్రశ్న మొదలైంది.సంధ్య థియేటర్ ప్రమాదంలో మహిళ మృతి చెందిన నేపథ్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోలు ఉండవు. టికెట్స్ పెంపుకు కూడా అనుమతులు ఇవ్వమని తేల్చి చెప్పాడు. మరో రెండు వారాల్లో సంక్రాంతి సినిమాల విడుదల ఉంది. గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్, సంక్రాంతికి వస్తున్నాం చిత్రాలు విడుదల కానున్నాయి. ఈ చిత్రాలపై సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం ప్రతికూల ప్రభావం చూపనుంది.అలాగే భవిష్యత్తులో టాలీవుడ్ లో తెరకెక్కే భారీ బడ్జెట్ చిత్రాలు నష్టపోతాయి. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి తన నిర్ణయంపై పునరాలోచన చేయాలి. ఆయన్ని బెనిఫిట్ షోలు, టికెట్స్ హైక్ కి ఒప్పించాలని భేటీ అయ్యారు. ఎఫ్ డీ సీ చైర్మన్ దిల్ రాజు నేతృత్వంలో దర్శక నిర్మాతలు, హీరోలు రేవంత్ రెడ్డిని కలిశారు. ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు.రేవంత్ రెడ్డి చిత్ర ప్రముఖుల ఆశలపై నీళ్లు చల్లారు. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన ప్రతిపాదనలు, విధించిన ఆంక్షలు షాక్ ఇచ్చేలా ఉన్నాయి. శాంతి భద్రతల విషయంలో రాజీ పడేదిలేదన్న రేవంత్ రెడ్డి? అసెంబ్లీలో చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నానని నిర్మొహమాటంగా చెప్పారు. టికెట్స్ హైక్ తో పాటు బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వడం కుదరదు అన్నారు. ప్రయోజనం కోరి వెళ్లిన చిత్ర ప్రముఖులకు ఆయన పెట్టిన ఆంక్షలు మరింత ఆందోళనకు గురి చేశాయి.హీరోలు తమ పాపులారిటీ వాడి తెలంగాణకు పెట్టుబడులు తేవాలి. టూరిజం డెవలప్ చేయాలి. ప్రతి సినిమా హీరో తమ మూవీ విడుదలకు ముందు డ్రగ్స్ వాడకానికి వ్యతిరేకంగా క్యాంపైన్ చేయాలని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిని ఒక సోషల్ రెస్పాన్సిబిలిటీగా భావించి, ఆ దిశగా అడుగులు వేయాలని అన్నారు. స్టార్ హీరోల బౌన్సర్స్ పబ్లిక్ కి హానీ కలిగించేలా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదు. ఇకపై వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. అలాగే అభిమానులను హీరోలు కంట్రోల్ లో పెట్టుకోవాలి. నేతలపై సోషల్ మీడియాలో దూషణలకు పాల్పడకుండా అదుపు చేయాలని సూచించారు.ఇవన్నీ పర్లేదు. కాగా సినిమాల్లో అసాంఘిక కార్యక్రమాలతో కూడిన సన్నివేశాలు. పాత్రలు ఉండకూడదని ఆయన హుకుం జారీ చేశాడట. డ్రగ్స్ వాడకంతో పాటు యాంటీ సోషల్ ఎలిమెంట్స్ లేకుండా చూసుకోవాలని చెప్పారట. స్టార్ హీరోల సినిమాలన్నీ వీటితోనే నిండి ఉంటాయి. త్వరలో రానున్న చిత్రాల్లో కొన్ని చిత్రాల్లో గ్యాంగ్ స్టర్ రోల్స్ చేస్తున్నారు. అది కూడా యాంటీ సోషల్ ఎలిమెంటే. ఫ్యాక్షన్ సబ్జెక్టులు, క్రైమ్ థ్రిల్లర్స్ కూడా ఈ కోవకే వస్తాయి. అసలు చెడు అనేది మచ్చుకైన లేకుండా సినిమాలు తీయడం సాధ్యమయ్యే పనేనా అనే వాదన తెరపైకి వచ్చింది.

## కాలువలు పూర్తి చేసి చెరువు, కుంటలకు, పంట పొలాలకు సాగునీరు విడుదల చెయ్యాలి



-మొదటిపేజీ తరువాయి

ఏ పాటి ప్రేమ ఉందొ అర్ధమవుతుందన్నారు..

దుబ్బాక ప్రధాన కాలువ కు సంబంధించి శిలాజీ నగర్, అచ్చుమాయపల్లి, కమ్మర్ పల్లి, ఆరెపల్లి, పోతారం, కమ్మర్ పల్లి, గంభీర్ పూర్, రఘోత్తం పల్లి తదితర గ్రామాలకు వెళ్లే కాలువ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాన్నారు..

ఈ విషయాన్ని నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, జనవరి 1 నుండి పనులు ప్రారంభిస్తామని చెప్పడం జరిగిందన్నారు..

ఈ ఏడు వర్షాభావ పరిస్థితి ఏర్పడటం తో యాసంగి సాగు ప్రశ్నర్ధకంగా మారిందన్నారు యాసంగి కి సాగునీళ్లు విడుదల చేయకపోతే పంట పొలాలు ఎండి పోవడం ఖాయమన్నారు.. ఒక్క గుంట పొలం ఎండినా అది ప్రభుత్వ వైఫల్యం అవుతుందని, ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. దుబ్బాక నియోజకవర్గం లో గతంలో నిర్మించిన కాలువలు పిచ్చి గడ్డి, మొక్కలతో, పూడికతో నిండిపోయిందని, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు..

కాలువలు పూర్తి చేసి చెరువు, కుంటలకు, పంట పొలాలకు సాగునీరు విడుదల చేయలేని పక్షం లో హైదరాబాద్ కు మల్లన్న సాగర్ నుండి తరలించే నీటిని వేలాది మంది రైతులతో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే రుణమాఫీ 50% మాత్రమే అయిందని, 100% మాఫీ చేయాలని ఆయన కోరారు రైతు భరోసా సైతం వానాకాలం, యాసంగి రెండు పంటలయి విడుదల చేయాలని డిమాండ్ చేశారు మల్లన్న సాగర్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వొచ్చిన డిఫంటి నిధులు దుబ్బాక నియోజకవర్గం కు ఇవ్వక పోవడం అన్యాయమన్నారు రాజకీయాలు పక్కన పెట్టి, రైతుల హితమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు..

ఏడాది గా ప్రతి శాఖలో పైసా నిధులు లేవని, విధ్యుత్, పంచాయతీ రాజ్ శాఖ, ఆర్ అండ్ బీ శాఖ లు వట్టి పోయాయాన్నారు..

కాంగ్రెస్ హయాంలో అవినీతి పరాకాష్ట కు చేరిందని, తహసీల్దార్ కార్యాలయాలు అవినీతి కి నిలయంగా మారాయని ఆరోపించారు.

## సంక్రాంతికే రైతు భరోసా..

-మొదటిపేజీ తరువాయి

తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహా వ్యవసాయ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. రైతు భరోసా విధివిధానాలపై కేబినెట్ సబ్‌కమిటీ గంటన్నరపాటు చర్చించింది. సంక్రాంతికే రైతు భరోసా ఇవ్వాలని మంత్రి వర్గం సబ్ కమిటీ సమావేశంలో తీర్మానం చేసింది. అయితే.. రైతు భరోసా విధివిధానాలపై మరోసారి భేటీ కావాలని సబ్ కమిటీ నిర్ణయించింది.. అయితే.. సాగు భూమికే రైతు భరోసా ఇవ్వాలనే యోచనలో ఉన్న రేవంత్ సర్కార్.. ఎన్ని ఎకరాల వరకు అమలు చేయాలనే విషయంపై మాత్రం క్లారిటీకి రాలేకపోతోంది. ఈ క్రమంలోనే.. మరోసారి సమావేశమై రైతు భరోసాపై నిర్ణయం తీసుకోవాలని కేబినెట్ సబ్‌కమిటీ డిసైడ్ అయింది. అయితే.. ట్యాక్స్ పేయర్స్, ప్రభుత్వ ఉద్యోగులను రైతు భరోసా అనర్హులుగా ప్రకటించాలని సూచనప్రాయంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనిపై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది.. ఇక.. సంక్రాంతికి రైతు భరోసా ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఫిక్స్ అయింది.

## చిన్నారి చికిత్సకు 5 లక్షల ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్, డిసెంబర్ 29 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామానికి చెందిన విజయకుమార్ కుమార్తె క్రితిక (7) బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న విషయం ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం తో హైదరాబాద్ లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో చిన్నారి చికిత్స నిమిత్తం ఐదు లక్షల ఎల్ఓసిని అందించి చిన్నారి త్వరగా కోలుకోవాలని కోరారు.

## రెసిడెన్షియల్ కళాశాల లెక్చరర్ మహమ్మద్ అలీ మృతి

నాగర్ కర్నూల్, డిసెంబర్ 29 ప్రజా జ్యోతి



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ గురుకుల డిగ్రీ కళాశాలలో కాంట్రాక్టర్ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ అలీ (38) ఆదివారం తెల్లవారు జామున నైట్ డ్యూటీ అనంతరం అక్కడే మార్నింగ్ వాకింగ్ చేస్తున్న క్రమంలో ఆకస్మాత్తుగా గుండెపోటు తో పడిపోగా చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మహమ్మద్ అలీ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మహమ్మద్ అలీ మృతికి పలువురు సంతాపం తెలుపగా, విషయం తెలుసుకున్న విద్యార్థులు జిల్లా ఆసుపత్రి వద్ద భారీ సంఖ్యలో చేరుకొని నివాళులు అర్పించారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణికురాలి బంగారం చోరీ



నాగర్ కర్నూల్, డిసెంబర్ 29 ప్రజా జ్యోతి

ఆర్టీసీ బస్సు ఎక్కిన ప్రయాణికురాలి బంగారం చోరీ అయిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని బిజినపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బిజినపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తు మహిళ బిజినపల్లి నుండి జడ్చర్ల వెళ్లడానికి వనపర్తి నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సు ఎక్కింది బస్సు ఎక్కిన క్రమంలో రద్దీ ఎక్కువగా ఉండడంతో తన చేతికి ఉన్న తులం బంగారు బ్రాస్లెట్ ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు.పోలీసులకు సమాచారం ఇవ్వడం తో పోలీసులు బిజినపల్లి బస్టాండ్ కు చేరుకొని బస్సులో ఉన్న ప్రయాణికులను చెక్ చేశారు.బ్రాస్ లెట్ దొరకపోవడంతో బస్సును పంపించారు. నిఘా నేత్రాలు పరిచయకపోవడంతోనే దొంగలు రెచ్చిపోతున్నారని ప్రయాణికులు వాపోతున్నారు వెంటనే ఆర్టీసీ అధికారులు స్పందించి నిఘా నేత్రాలను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# మహాలక్ష్మి పథకం మహిళలలో ఆత్మస్థైర్యాన్ని నింపింది

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే
- రెండు నూతన 108 అంబులెన్స్ లను అందుబాటులో తెచ్చిన ఎమ్మెల్యే
- 85 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందుచేత



పరిగి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):

పరిగి ఆర్టీసీ బస్టాండ్ లో నాలుగు నూతన బస్సులను డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. పరిగి-షాద్నగర్ వయా కంకల్, పరిగి-కోస్గి, పరిగి- మహబూబ్నగర్, పరిగి- కుల్కచెర్ల - చౌడపూర్ - నవాబ్ పెట్ వరకు బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం, సుఖమయం అని అన్నారు. నూతనంగా ప్రారంభించిన 4 బస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలలో ఆత్మస్థైర్యాన్ని నింపింది కాంగ్రెస్ పార్టీ అని అదేవిధంగా పరిగి డిపో నుండి 29 కోట్ల రూపాయలను మహిళల ఉచిత టికెట్లకు ఇప్పటివరకు ప్రభుత్వం చెల్లించిందని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు చేయూత అందిస్తున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వము అని ఎమ్మెల్యే టిఆర్ఆర్ తెలిపారు. అన్ని గ్రామాలకు, తండాలకు రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన వసతులు కల్పించడం కోసం బీటి రోడ్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు. పరిగి షాద్ నగర్, పరిగి -నస్కల్ - వికారాబాద్ రోడ్డు నాలుగు లేన్ల రోడ్డు మంజూరు అయ్యయ్యని తెలిపారు. ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంమని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా పరిగి మండలానికి సంబంధించిన 85 మంది లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన అందిస్తున్నామని తెలిపారు..పేదల సంక్షేమము అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సహాయం పేద కుటుంబాలను ఆదుకోవాలని లక్ష్యంగా పథకాన్ని అందిస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో పరిగి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ఉంచడమే లక్ష్యంగా పని చేస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో, పరిగి డియం పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్, ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, జనరల్ సెక్రటరీ హనుమంతు ముదిరాజ్ మండల అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, విజయ్ కుమార్ రెడ్డి, అశోక్ కుమార్ వైస్ ఛైర్మన్, అన్నెం ఆంజనేయులు,చిన్న నర్సింలు, అక్బర్, సర్వర్, కాన్సిలర్లు శ్రీనివాస్, యెజాజ్, మల్లేష్, పెంటయ్య, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులంతా pm-mkssy కు నమోదు చేసుకోవాలి

కుల్కచర్ల డిసెంబర్ 29, (ప్రజా జ్యోతి)



ప్రధాన మంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి యోజన పథకం ద్వారా లబ్ది పొందడానికి మత్స్య కారులందరు నమోదు చేసు కోవాలని కుల్కచర్ల మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు అంజిలయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షుడు చెన్నయ్య ముదిరాజ్ , కార్యదర్శులు కర్ణయ్య ముదిరాజ్, నర్సిములు ముదిరాజ్ తెలిపారు. ఆదివారం కుల్కచర్లలో నమోదు ప్రక్రియ చేపట్టారు. ఈ పథకం ద్వారా మత్స్యకారులకు రుణాలు, ప్రమాదం భీమా, యువతకు ఉపాధి మార్గాలు, అవసం మేరకు బ్యాంక్ ద్వారా రుణాలు తీసుకోడానికి అవకాశం ఉందన్నారు . అందుకే ఆర్థిక లబ్ది పొందేందుకు గాను ముందస్తుగా ఆన్ లైన్ లో తమ వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ల సహాయంతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. మత్స్య కారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కేశవులు ముదిరాజ్, మల్లయ్య ముదిరాజ్, మొగులయ్య ముదిరాజ్, చాపలగూడెం మాజీ సర్పంచి లక్ష్మణ్ ముదిరాజ్, సిద్దయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటికాలుపై నిలబడి సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

నాగర్ కర్నూల్, డిసెంబర్ 29 ప్రజాజ్యోతి



పదిహేను సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నాగర్కర్నూల్ సమగ్ర శిక్ష జె ఏ సి అధ్యక్షుడు మురళి అన్నారు.జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ప్రాంగణంలో గత 20 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె దీక్షకు కొల్లాపూర్ పట్టణానికి చెందిన వివిధ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు.20వ రోజైనా ఆదివారం సమగ్ర శిక్ష ఉద్యోగులు ఒంటిగాలు పై నిల్చుని నిరసన తెలిపారు.ఈ సందర్భముగా అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ల సాధన కొరకు గత 20 రోజుల నుంచి సమ్మె చేస్తున్నామని సమస్యకు పరిష్కారం చూపకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, తాము విద్యాశాఖ తెలంగాణ సమగ్ర శిక్షావ ఒప్పంద పద్ధతిలో అర్హతలతో ఇంటర్వ్యూ ద్వారా ఎంపికై రాష్ట్రవ్యాప్తంగా పలు హోదాల్లో 21 వేలకు పైగా15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నామని అర్హతలు ఉన్నప్పటికీ ఉద్యోగ భద్రతకు నోచుకోకపోతున్నామన్నారు.

# జ్ఞాన సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం

- సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు విజయవంతం చేద్దాం....
- సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్

కల్వకుర్తి డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):

జ్ఞాన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీనియర్స్ స్వేరో దుబ్బ నాగేష్ పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి ఆర్ అండ్ బి అతిథి గృహంలో నాగర్ కర్నూలు జిల్లా స్వేరో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపాకుల శివశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీనియర్స్ స్వేరోస్ దుబ్బ నాగేష్ ,ఎదిరి మల్లేష్ ,బుద్దుల రామకృష్ణ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే జనవరి 3న పరకాల లో జరిగే మాత సావిత్రిబాయి పూలే జయంతిని విజయవంతం చేసేందుకు జిల్లాలోని స్వేరోస్ అందరు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.. అక్షరం ఆర్థికం ఆరోగ్యం అనే ప్రధాన లక్ష్యాలతో స్వేరో ఆర్గనైజేషన్ ముందుకు సాగుతుందని వారు పేర్కొన్నారు, సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్



కుమార్ జ్ఞాన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానానికి ఆశయానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని వారి సందర్భంగా పేర్కొన్నారు..ఉపాధ్యక్షులు వడ్డేమాన్ మోహన్ కుమార్, జిల్లా సోషల్ మీడియా కమాండర్ సంపత్ కుమార్, సీనియర్ స్వేరోస్ నాయకులు పోలే ,శేఖర్,పదర మండల ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# తునికి నల్ల పోచమ్మ ఆలయం భక్తుల రద్దీ

కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 29

మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ శర్మలు అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు శ్రీ నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు ఆలయ



ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈ ఓ రంగా రావు ఏర్పాట్లు కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి , ఆలయ సిబ్బంది రాజు , అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరవై ఐదు ఏళ్ల తర్వాత కలిసిన స్నేహితులు

- ఆత్మీయ సమ్మేళనానికి వేదికగా కేవి ఎస్ ఫంక్షన్ హాల్

మెదక్ (ప్రజాజ్యోతి )



చిన్ననాటి జ్ఞాపకాలు, చిలిపి చేష్టలు, కల్మషం లేని స్నేహం 25 ఏళ్ల ఎడబాటు తరువాత ఒక్కటైంది. ఇంటర్ మీడియట్ లో విడిపోయిన బాల్య మిత్రుల అపూర్వ కలయికకు కేవి ఎస్ ఫంక్షన్ హాల్ వేదిక అయింది. మెదక్ పట్టణంలోని ఆదర్శ కళాశాల 1997-99 ఇంటర్ బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం మెదక్ జిల్లా కేంద్రం కె వి ఎస్ ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్ల కిందట విడిపోయి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో స్థిరపడిన బాల్య మిత్రులందరూ ఒక చోటకు చేరుకొని చిన్ననాటి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులు చేసుకుని కుటుంబ పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్య నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. కళాశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైనవని, ఆనాటి అనుభూతులు మర్చిపోలేనివని పలువురు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. ఆదర్శ కళాశాల లో ఎంపీసీ, బైపీసీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు తొలి సారి ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకోవడం పట్ల ఆనాటి ఆదర్శ కళాశాల మేనేజ్మెంట్ రంగచారి, సింహారెడ్డి, నరేందర్ మరియు లెక్చరర్ లు సంతృప్తి వ్యక్తం చేశారు . ఆత్మీయ సమ్మేళనంలో ప్రకాష్ ,కిషోర్ ,రాజు, వేములు, శ్రీనివాస్, శ్రీధర్ ,గీతా, రూపా ,సరిత ,సరిత గౌడ్, మాలతి ,రాజశేఖర్ రెడ్డి, నాగిరెడ్డి ,ప్రకభాకర్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ మినిస్టర్ కప్ లో సత్తాచాటిన తాడూరు జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి




నాగర్ కర్నూల్,డిసెంబర్ 29 ప్రజా జ్యోతి

హైదరాబాదులోని యూసుఫ్ గూడా కెవిబిఆర్ స్టేడియంలో జరుగుతున్న చీఫ్ మినిస్టర్ కప్ పోటీలలో నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం కేంద్రం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన బి.చంద్రశేఖర్ ఊషు పోటీల్లో రాష్ట్రస్థాయిలో మూడో స్థానం దక్కించుకున్నాడు. రాష్ట్రస్థాయిలో మూడోస్థానం పొందిన విద్యార్థి బి. చంద్రశేఖర్ కు పలువురు అభినందించారు.

## తోటపల్లి వాసికిఎల్ ఎల్ ఎం ప్రధానం చేసిన ఉస్మానియా వీసి కుమార్

కల్వకుర్తి, డిసెంబర్ 29( ప్రజా జ్యోతి):



మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికి చెందిన బుడుమ ఉమాపతి న్యాయ శాస్త్రంలో ఎల్ఎల్ఎం పట్టా పొందారు. ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ డాక్టర్ కుమార్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ కాసింగార్లు ఉమాపతికి ఎల్.ఎల్.ఎమ్ పట్టాను అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ఉమాపతి ఎల్ఎల్ఎం పట్టా అనుకోవడం అభినందనీ యమని గ్రామీణ ప్రజలకు న్యాయ సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఉమాపతికి అవార్డు రావడం పట్ల మిక్కి రాష్ట్ర అధ్యక్షులు విప్లవ గాంధీ, సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు కాటిక రామస్వామి, నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు దుబ్బ నాగేష్, ఉపాధ్యక్షులు మోహన్ కోశాధికారి రాజన్న, మిక్కీ సభ్యులు బాల్ జంగయ్య బీముడు రమేష్ నరేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉప్పల ట్రస్టు ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):



కల్వకుర్తి మండల పరిధిలోని మాచర్ల గ్రామానికి చెందిన కదారి వెంకటయ్య రోడ్డు ప్రమాదంలో మరణించారు గ్రామ స్తుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను ఓదార్చి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం గ్రామ పెద్దల ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆ కుటుంబానికి 3000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆ కుటుంబానికి అన్నివేళల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, మాజీ ఎంపిటిసి కడల సంతోష్ మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, మాజీ వార్డు సభ్యులు నరేష్ గౌడ్, డొక్కా లింగం, కంకల శ్రీశైలం, యువజన నాయకులు తాండ్ర తిరుపతయ్య, కిషోర్, అంజి,సురేష్, రమేష్, గణేష్, కృష్ణ, రామకృష్ణ, ఉన్నారు.

## వక్ఫ్ బిల్లునూ ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకొం

**– జమాతే హింద్ ప్రెసిడెంట్ మౌలానా సయ్యద్ అజహర్ మదనీ**




జహీరాబాద్, డిసెంబర్ 29( ప్రజా జ్యోతి న్యూస్)

నియోజకవర్గ న్యాల్కాల్ మండలం లోని హద్నూర్ గ్రామంలో నిర్వహించిన జనీయత్ హింద్ మహాసభలో ప్రసంగిస్తూ రాజ్యాంగం మార్చాలని వాఫ్ బిల్లు ప్రవేశ పెట్టేలా చేసే శక్తును వ్యతిరేకిస్తూ బిల్లును ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకొం అని దేశ విభజన శాంతియుత వాతావరణం ఉన్న చోట విభజన అనే కొన్ని శక్తులు పని చేస్తూ దేశాన్ని నాశనం చేస్తున్నాయి దానికి వేతిరేకిస్తూ భారత దేశం లో రాజ్యాంగం మార్చాలని చూస్తున్న వారికి వ్యతిరేకించా లని భారత దేశంలో పిట్టినం భారత దేశం మట్టిలో కలుస్తాం దేశం ఒక తాటి పైన భిన్నత్వంలో ఏకత్వంలా సెక్యులర్ గా కలిసి ఉండాలని ప్రతి ఒక్కరూ దేశ ప్రతిష్ఠ కాపాడా లని శాంతియుత వాతావరణం ఏర్పాటు ఉండాలని దేశ రక్షణ కొరకు ముందుండి పోరాటం చేయాలని కోరారు. కార్యక్రమంలో మహమ్మద్ ఫరూక్ సహబ్ మొహమ్మద్ జమీర్, మిర్ రాజీయొద్దిన్ అలి మక్సుద్, యూనూస్, ఖిజర్ యాఫై, బాధీర్ ,షబ్బీర్ ఖాన్, ఆసిఫ్ ఖాన్, షకీల్ సమీయుద్దీన్, కలీం, ముక్తార్, తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల దేవస్థానం ఏం గ్రేడ్ గా అప్ గ్రేడ్

**– అడీషనల్ కమీషనర్ రాకతో అభివృద్ధికి సుస్థిర మార్గం**

**– ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**



మెదక్ ( ప్రజాజ్యోతి )

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల దేవస్థానం ఇకమీద ఏం గ్రేడ్ గా అప్ గ్రేడ్ గా కాబోతుందని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి విషయమై ఇటీవల ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రతిపాదనలు అందించా మని ఇట్టి విషయమై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లు స్పందించి ఏడుపాయల దేవస్థానం ను అతి త్వరలోనే ఏం గ్రేడ్ గా అప్ గ్రేడ్ గా తీర్చిదిద్దబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా ఏం గ్రేడ్ గా అప్ గ్రేడ్ అవుతే దేవాలయం కు అడీషనల్ కమీషనర్ పోస్టు ఏర్పడడంతో అడీషనల్ కమీషనర్ నియామకం అవుతారని ఆయన అన్నారు. అంతే కాకుండా అడీషనల్ కమీషనర్ ఏడుపాయల దేవస్థానంకు అవుతే అభివృద్ధి మరింత వేగవంతంగా చేసుకోవచ్చునని ఆయన అన్నారు.అడీషనల్ కమీషనర్ తో అభివృద్ధికి సుస్థిర మార్గంగా ఏర్పాటు అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# గొల్ల కురుమలను ఎస్టిలో చేర్చేందుకు పార్లమెంట్లో ప్రస్తావిస్తా

నారాయణఖేడ్:

కర్ణాటక రాష్ట్రం మాదిరిగానే మన రాష్ట్రంలో కూడా కురుమలను ఎస్టిలో చేర్చేందుకు ప్రభుత్వంతో మాట్లాడతా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ గొల్ల కురుమలను ఎస్టీ జాబితాలో చేసేందుకు పార్లమెంట్లో ప్రస్తావిస్తానని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బొమ్ గోండేశ్వర రెండో వార్షికోత్సవం పురస్కరించుకొని పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గొల్ల కురుమల ఆరాధ్య దైవం బొమ్ గోండేశ్వర అని వారి యొక్క అడుగుజాడలను ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. గొల్ల కురుమలు తమ బతుకుదెరువు కోసం ఆరు నెలలు అడువులలో ఆరు నెలల ఇంట్లో ఉంటారని వారికి ఎస్టీ జాబితాలో చేర్చడం సమ్మతమైన విషయమని వారు అన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వంతో మరియు కేంద్ర ప్రభుత్వం మాట్లాడు తానని మీకు న్యాయం అయ్యే విధంగా తనవంతు కృషి చేస్తానని అన్నారు. మరియు రానున్న ఎన్నికలలో గొల్ల కురుమలను సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ షెట్కర్, మాజీ సర్పంచ్ అప్పారావు షెట్కర్, పీసీసీ సభ్యులు కర్నే శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కిష్టయ్య మాస్టర్, గొల్ల కురుమ అధ్యక్షులు ప్రభాకర్, నరేష్ యాదవ్, సంజీవ్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాబోండేశ్వర అడుగుజాడలో నడవాలి

**– గొల్ల కురుమలను ఎస్టీ జాబితాలో చేర్చాలి**

**– అన్ని రాజకీయ పార్టీలు గొల్ల కురుమలను సముచిత స్థానం కల్పించాలి**

**– తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మల్ శెట్టి**

నారాయణఖేడ్:

గొల్ల కురుమలను ప్రభుత్వం ఎస్టి జాబితాలో చేర్పించాలని తెలంగాణ రాష్ట్ర గొర్రె మేకల పెంపకదారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బాపు మలిశెట్టి ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని ఆదివారం మహాత్మా మాత్మ బొమ్ గొండేశ్వర రెండవ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మల్ శెట్టిగారు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మా బొమ్ గొండేశ్వర కర్ణాటక రాష్ట్రంలో బీదర్ జిల్లాలో జన్మించారు. ఒక కురుమ కులంలో జన్మించి దేశం కొరకు జాతి కొరకు ధర్మం కొరకు నిస్వార్థగా పోరాడిన గొప్ప మహనీయుడు అని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కురుమలను కర్ణాటక రాష్ట్రం ప్రభుత్వం జీవాలను గొర్రెలను మేపుకుంటూ ఆరు నెలలు అడవిలో ఆరు నెలలు ఇంట్లో జీవనం జీవిస్తారు గుట్టలో గుహాలో నివసించే జాతి అని కర్ణాటక ప్రభుత్వం సంచార జాతిని కురుమలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అదే మాదిరిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



కూడా గొల్ల కురుమలను ఎస్టీ జాబితా లో చేర్చలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో గొల్ల కురుమలను జడ్పిటిసిలు గాని ఎంపిటిసిలు గాని సర్పంచ్ గాని కార్పొరేషన్ చైర్మన్ గాని సముచిత స్థానం కల్పించి, మంచి అవకాశం ఇవ్వాలని అన్ని పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దార్ల సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ముత్యాల కృష్ణయ్య మాస్టర్, ప్రభాకర్, లక్ష్మీబాయి, నరేష్ యాదవ్, సంజు యాదవ్, అంజయ్య, గోపాల్ ,వెంకట్ ,మారుతి యాదవ్ ,భూముగొండ ,జైపాల్, పండరి ,వీరుగొండ, గడిలా నరసింహులు, నగేష్, వీరయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ సాయికుమార్ ఆత్మహత్య పరువు పోతుందనే ప్రాణం తీసుకున్నాడా

**– అక్రమ సంబంధంమే మృతికి కారణమైందా...**

కొల్చారం మెదక్, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి ):

మెదక్ జిల్లా కొల్చారం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ సాయి కుమార్(52) మనస్తాపానికి గురై ఆదివారం ఉదయం పోలీస్ స్టేషన్ ఆవ రణలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. 1992 బ్యాచ్ కు చెందిన సాయి కుమార్ హెడ్ కాని స్టేబుల్ గా పదోన్నతి పొంది నర్సాపూర్, కౌడిపల్లి వివిధ పోలీస్ స్టేషన్లో పని చేస్తూ ఏడాది క్రితం కొల్చారంకు బదిలీపై వచ్చారు. ఆదివారం ఉదయం టీ తాగ దానికి వెళ్లి ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడడం, మృతి చెందే ముందు ఇంటికి సైతం ఫోన్ చేసి తాను మృతి చెందుతున్నట్లు చెప్పి మరీ ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. కుటుంబ కలహాలే కారణమా హెడ్ కానిస్టేబుల్ సాయికుమార్ వడ్డీకి డబ్బులను ఇవ్వడం అలావాటుగా ఉండేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నర్సా పూర్ కు చెందిన టిఫిన్ సెంటర్ నదు పుకునే ఓ మహిళకు వడ్డీకి డబ్బులు ఇచ్చి నట్లు తెలిసింది . అయితే గత కొన్ని రోజుల క్రితం డబ్బులు కావాలని సాయికుమార్ ఒత్తిడి తేవడంతో సదరు మహిళ జిల్లా ఎస్పీకి సాయికుమార్పై ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీంతో స్పందించిన ఎస్పీ నర్సా పూర్ పోలీసులకు విచారణ చేయాల్సిందిగా ఆదేశించినట్లు సమాచారం. ఇలావుండగా "అటు ఈ కేసు విషయంలో కొందరు వ్యక్తులు సాయికుమార్ ను బ్లాక్



మెయిల్ చేసినట్టు ప్రచారం సాగుతోంది. తన పరువు పోతుందనే మనో వేదనతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉంటా దని భావిస్తున్నారు. కాగా కుటుంబంలో సైతం అంతర్గత కలహాలు ఉన్నాయని, వాటి వల్లనే మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు చెబుతున్నారు. పూర్తి దర్యాప్తు చేసిన తర్వాతనే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని చెబు తున్నారు. మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని సాయికుమార్ మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతునికి భార్య కాటూరి శైలజ , ఇద్దరు కూతుళ్ళు ఉండగా వారి పెళ్ళిళ్లు జరిగినట్లు కుటుంబీకులు చెబుతున్నారు.కాగా భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు.

# ఐక్యతతో ముందుకు సాగాలి జిల్లా అధ్యక్షుడు బట్టి ఉదయ్ కుమార్

- పిట్లంబేస్ శాఖ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మెదక్ ( ప్రజాజ్యోతి )

ముున్నూరు కాపులందరూ ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బట్టి ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పిట్లం బేస్ సంఘ భవనంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉదయ్ మున్నూరు కాపుల సంఘటితం గా ఏకమైతే ఉండే ప్రయోజనాలను, ఐక్యతతో ఉండాల్సిన అవశ్యకతను వివరించారు. మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు బండ నారాయణ, రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కానుగు రాజశేఖర్, సంఘ జిల్లా యువత అధ్యక్షుడు బోనగిరి చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు హర్కార్ మహిపాల్, శాఖ అధ్యక్షుడు కాస ఆకారం యాదగిరి, ప్రధాన కార్యదర్శి అల్లం మధు, కోశాధికారి గాజుల సురేష్, యువత అధ్యక్షుడు కామటి



రూపేష్, నాయిని ప్రసాద్, ఆకుల భిక్షపతి, ఆది బలరాం, పెండల నాగభూషణం, బట్టి రమేష్, కొత్త దశరథం, కంతి మల్లేశం, శివ కుమార్, రజినీ కాంత్, వినోద్, చల్లా రాహుల్, అశోక్, కుమార్, రమేష్, జయరాం, అప్పాల మోహన్, ఆది శ్రీనివాస్, రాజు, భూమేష్, సాయి, మల్లేష్ తో పాటు మున్నూరు కాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి పై మెదక్ గెలుపు మూడవరోజు సీఎం కప్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు

మెదక్ (ప్రజాజ్యోతి )

జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు మూడవ రోజు కూడా కొనసాగాయి. పురుషులకు అవుట్డోర్ స్టేడియంలో మరియు మహిళలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరిగాయి. మహిళల విభాగం ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి.మంచిర్యాలపై వరంగల్ గెలుపు 2. హనుమకొండ పై నిర్మల్ గెలుపు 3. రంగారెడ్డి పై మెదక్ గెలుపు 4. సిరిసిల్ల పై మహబూబ్నగర్ గెలుపు 5. జయశంకర్ భూపాలపల్లి పై జగిత్యాల గెలుపు 6.ఆసిఫాబాద్పై నిజామాబాద్ గెలుపు 7.జనగామ పై సిద్దిపేట గెలుపు 8. మంచి ర్యాలపై అదిలాబాద్ గెలుపు ఈ కార్యక్రమంలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, పరిశీలకుడు భరత్ కుమార్, పీడీలు మాధవరెడ్డి, రవి, దేవేందర్ రెడ్డి, రాజేందర్, చంద్రమోహన్, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పురుషుల విభాగంలో ఫలితాలు 1. ఆసిఫాబాద్ పై మహబూబ్నగర్ విజయం 2. పెద్దపల్లి పై మంచిర్యాల్ విజయం 3. జగిత్యాల్ పై భద్రాద్రి కొత్తగూడెం విజయం 4. కరీంనగర్ పై ఆదిలాబాద్ విజయం 5. నిర్మల్పై వరంగల్ విజయం 6. నిజామాబాద్



పై హనుమకొండ విజయం 7. సిద్దిపేట పై మెదక్ విజయం 8. పెద్దపల్లిపై హైదరాబాద్ విజయం 9. నల్లగొండ పై రంగారెడ్డి విజయం సాధించారు.

# చిన్ననాటి జ్ఞాపకాలు... ఆత్మీయ పలకరింపులు

- ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- సంబరంగా సాగిన వేడుకలు

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :

కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకొని పదిహేనేళ్ల జీవిత ప్రయాణం తర్వాత 2008-09 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఆదివారం కలుసుకొని ఆత్మీయ పలకరింపులు, ఆనందోత్సాహాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. 10వ తరగతి పూర్తి చేసి 15 ఏళ్లయినా సందర్భంగా సంబరాలు చేసుకొని విద్య నేర్పిన గురువులకి సన్మానం చేసి గౌరవించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు గాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకట కృష్ణ శర్మ, గోనె రమేశ్ లు మాట్లాడుతూ.. 15 సంవత్సరాల తర్వాత తమను పిలిచి నాటి జ్ఞాపకాలను గుర్తు చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడంలో చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు విద్యాబోధన చేసి వారిని సన్మార్గంలో నడిపించడానికి కృషి చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు అందరూ కలిసి తమ గురువులను గౌరవించి శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపకాలను అందజేశారు. పూర్వ విద్యార్థులు దాదాపు 15 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి




అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో చేసిన చిలిపి అల్లరి పనులను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహబూబ్ అలీ, విజయ భాస్కర్, మానయ్య, చంద్ర శేఖర్, బాల ప్రసాద్, విజయ భాస్కర్, బాల శ్రీను, కిషన్, రహీం, పూలమ్మ, ఉమా రాణి, అనిత, అరుణోదయ తో పాటు సుమారు100 మంది కి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడాలతో స్నేహం పెరుగుతుంది

- క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎస్ ఐ నరేష్



జహీరాబాద్, డిసెంబర్ 29( ప్రజా జ్యోతి న్యూస్)

నియోజక వర్గంలో క్రీడలతో మానసి కోల్లాసంతో పాటు స్నేహ సంబం ధాలు పెరుగుతాయని ఝరాసంగం ఎస్ఐ నరేష్ అన్నారు.ఆదివారం మండల కేంద్రం లోని ఝరాసంగంలో కమల్ పల్లి హనుమన్న పాటిల్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను చిలపల్లి మాజీ ఎంపిటిసి హఫీజ్ ఝరాసంగం మాజీ సర్పంచ్ జగదీశ్వర్ హనుమన్న పాటిల్ తనయుడు విజయ్ పాటిల్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసముతో పాటు శారీర దారుఢ్యం పెరుగు తుందన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వా హకులు సద్దాం, జావీద్, ఇసాం కాజాలను అభినందించారు. మొదటి రోజు సింగీతం ఝరాసంఘం జట్టుల క్రీడాకారులు పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఏజాజ్ బాబా నాయకులు నర్సింలు శేఖర్ రెడ్డి మాణిక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రమేష్ బాబు కు ఘన సన్మానం

- ఉద్యోగ విరమణలో పిఆర్టీ యు జిల్లా శాఖ



మెదక్ (ప్రజాజ్యోతి)

జిల్లా విద్యా శిక్షణ సంస్థ, డైట్ కళాశాల ప్రిన్సిపల్ శివ్వ రమేష్ బాబు ఉద్యోగ విరమణ అభినందన సభ ఆదివారం నాడు మెదక్ పట్టణంలోని ఎచ్ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పిఆర్టియు అధ్యక్షులు సుంకరి కృష్ణ, అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి నాయకుడు. తాళ్ళ శ్రీనివాస్ , రాఘవేందర్, వీరేందర్ ,సుభాష్ రెడ్డి శ్రీనివాస్ తదితరులు రమేష్ బాబు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ గాజర్ల రమేష్ మాట్లాడుతూఉపాధ్యాయునిగా, జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ గా ఎనలేని సేవలందించారని వారు కొనియాడారు.

# మంత్రికి ఘన స్వాగతం

- మండల అభివృద్ధికి సహకరించాలని కోరిన శ్రేణులు

కౌల్దారం (ప్రజాజ్యోతి )

తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ మాత దర్శనం కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహా ఆదివారం నాడు వెళుతుండగా కౌల్దారం మండల కాంగ్రెస్‌పార్టీ పక్షాన ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. కౌల్దారం మండల పై ప్రత్యేక దృష్టి సారించి మండల అభివృద్ధికి సహకరించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## దళిత ఉపాధ్యాయుడిపై దాడి చేసిన అయ్యప్ప స్వాములపై చర్యలు తీసుకోవాలి.

**– బిడిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**

**రాయపోల్ డిసెంబర్ 29 ప్రజా జ్యోతి**



దళిత ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన అయ్యప్ప స్వాముల పై చర్యలు తీసుకొవాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు డిమాండ్ చేశారు. ఆదివారం గజ్వేల్ విలేకరులకు సమావేశంలో బ్యాగరి వేణు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని తుక్కుగూడ ప్రధానోపా ధ్యాయులుగా పని చేస్తున్న రాములు సార్ పాఠాలు బోధిస్తున్న సందర్భంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న అయ్యప్ప మాల వెసుకున్న విద్యార్థికి కాలు తాకిననదె సాకుతో అయ్యప్ప స్వాములు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడి పై దాడి చెసి పిల్లవాడి కాళ్ళు మొక్కించడం హేయమైన చర్య అన్నారు. అయ్యప్ప స్వాముల ముసుగులో పథకం ప్రకారం దాడి చెసిన వారి పై కేసులు నమోదు చేయాలని వేణు డిమాండ్ చేశారు. పొలీసులు సుమొటగా కేసులు నమోదు చేయాలని కోరారు,

## కనుక చంద్రం లక్ష్మి కుమారుడు కు నూతన వస్త్రాలంకరణ

**కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



**రాయపోల్ డిసెంబర్ 29 ప్రజా జ్యోతి**

రాయపోల్ మండలం మంతూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దండు కనకచంద్రం-లక్ష్మి దంపతుల కుమారుడు నూతన వస్త్రాలంకరణ వేడుక ఆదివారం అనాజీపూర్ శివారులో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ వేడుకలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని చిన్నారుడిని ఆశీర్వదించారు. ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, మాజీ కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప దయాకర్, గ్రామ అధ్యక్షులు సంతోష్, నాయకులు రామచంద్రం గౌడ్, బాగిరెడ్డి, శ్రీధర్, భార్గవ్, గురు ప్రసాద్, నరసింహారెడ్డి, దండు స్వామి, షాదుల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మేకల కనకయ్య

**మర్కూక్ డిసెంబర్ 29(ప్రజాజ్యోతి )**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మాజీ సీఎం కేసీఆర్ ను ఆదివారం మర్కూక్ మండల బిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ ఎర్రవల్లి లోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా కలిసి ముందస్తు గా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్ మండల రాజకీయాల పై మేకల కనకయ్యను అడిగి తెలుసుకున్నారు. మండల రాజకీయాలు అంతా బాగున్నాయని మేకల కనకయ్య మాజీ సీఎం కేసీఆర్ కు సూచించినట్లు చెప్పారు.

# కన్నుల పండుగగా బండ మల్లన్న కళ్యాణ మహోత్సవం

**ప్రజా జ్యోతి, అక్బరుపేట/భూంపల్లి**



కోరిన కోర్కెలు తీర్చే కోర మీసాల బండ మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన మల్లన్న కల్యాణం అక్బరుపేట భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామ శివారులోని బండ మల్లన్న ఆలయం వద్ద ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది.ఆలయం ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన కల్యాణ వేదికపై భ్రమరాంబిక దేవి, పద్మాలదేవి, రత్నాంగి దేవి, బలిజ మేడలాదేవి, కేతలాదేవి ని మల్లన్న కల్యాణం చేసుకొగా, వధువుల తరపున మహాదేవుని వంశస్థులు కన్యాదానం చేయగా వరుడి తరపున పడిగన్నగారి వంశస్తులు కన్యాదానం స్వీకరించారు. ఒగ్గు పూజారి జంగం కొమురయ్య మంత్రోచ్ఛారణతో కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ లింగాల వెంకట్ రెడ్డి తరుపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అర్చకులు సమర్పించారు.కల్యాణ మహోత్సవంలో వీరారెడ్డిపల్లి గ్రామ పెద్దలు, కమిటీ మెంబర్లు హాజరు అయ్యారు. కన్నుల పండుగగా జరిగిన మల్లన్న కల్యాణం తిలకించడానికి భక్తులు, శివసత్తులు బారులు తీరారు. మల్లన్న శరణు అంటూ జయ జయధ్వానాల తో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కాసర్ల గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బ్యారం నర్సింలు, కోశాధికారి మహంకాళి బాలకృష్ణ , కార్యదర్శి చిన్నారమని నర్సయ్య , సంయుక్త కార్యదర్శి జంగం వెంకటి, ఆలయ సలహా దారులు వంజరి నర్సింలు,ప్రచార కమిటీ సభ్యులు రెడ్డిపల్లి ప్రవీణ్ రెడ్డ, ఆలయ కమిటీ మెంబర్లు జంగం ఎల్లయ్య, ఈరమైన నర్సింలు,దొమ్మట రాములు, బైకరి నర్సింలు, బైండ్ల ఎల్లేషం, క్యాసర్ల రాజు, తోడంగల పోషయ్య, బైకరి వేణు, గొల్ల రాజు, నర్రావుల గొల్ల స్వామి, అగుళ్ల రవి ,బైకరి కనకయ్య,భక్తులు బాల మల్లేశం గౌడ్, చాట్ల పల్లి బాల గౌడ్,భూమ్ రెడ్డి, కడవెరుగు రమేష్,బాల్ రెడ్డి,దొడ్డ రెడ్డి,ఎల్లేషం,గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమురవెల్లి మల్లన్న కళ్యాణం

**సిద్దిపేట (కొమురవెల్లి)ప్రజాజ్యోతి:**



కోరిన వారి కోర్కెలు తీర్చే కోర మీసాల కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన మల్లన్న కల్యాణ వేడుక ఆదివారం అత్యంత ఘనంగా జరిగింది. మల్లన్న శరణు శరణు అంటూ జయ జయధ్వానాలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగిపోయింది.కన్నుల పండువగా జరిగిన మల్లన్న కళ్యాణాన్ని తిలకించడానికి భక్తులు బారులుతీరారు. శివ శక్తులు శివాలెత్తి పోయారు. ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో సంప్రదాయ బద్ధంగా మల్లన్న కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మలను మల్లన్న పెళ్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవాదాయ ధర్మాదాయ అధికారులు మల్లన్న కల్యాణోత్సవానికై స్వామి వారికి బంగారు కిరీటం,పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను వెండి పల్లెంలో నెత్తిన పెట్టుకుని సంప్రదాయ బద్దంగా మేళ, తాళలతో వచ్చి సమర్పించారు. బృహన్మఠాదీశుడు సిద్ధగురు మణికంఠ శివాచార్యుల పర్యవేక్షణలో స్వామి వారి కల్యాణం జరిగింది. మూడు నెలల పాటు జరిగే బ్రహ్మోత్సవాలు మల్లన్న కల్యాణంతో ప్రారంభమయ్యాయి. యేటా మార్గశిర మాసం చివరి ఆదివారం నాడు స్వామి వారి కల్యాణం జరగడం ఆనవాయితీగా వస్తున్నది. వీరశైవ ఆగమ శాస్త్రం ప్రకారం కల్యాణ మహోత్సవం జరిగింది.వధువుల తరఫున మహాదేవుని వంశస్థులు కన్యాదానం చేయగా వరుడి తరఫున పడిగన్నగారి వంశస్థులు కన్యాదానం స్వీకరించారు. మల్లన్న కల్యాణోత్సవం చూసేందుకు భారీగా భక్తులు వచ్చారు. భక్తులతో మల్లన్న ఆలయం రద్దీగా మారింది. ఈ వేడుకల్లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, బీసీ కమిషన్ సభ్యులు రంగు బాల్ లక్ష్మి , కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పాల్గొన్నారు

# సంఘాలు ఏవైనా ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం పని చేయాలి

**– వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత**

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**



ఆర్య వైశ్యులు ఎన్ని సంఘాలు ఏర్పాటు చేసుకున్న చివరికి ఆర్యవైశ్యులు అభివృద్ధి కోసమే పని చేయాలని ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా విభాగం కోశాధికారి కాల్వ సుజాత సూచించారు. ఆదివారం పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ బాంకెట్ హాల్ లో తెలంగాణ ఆర్యవైశ్య విద్యావంతుల వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులతో ఆమె ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ సంస్థను ఏర్పాటు చేసుకోవాలని, రాష్ట్రంలో రాజకీయంగా వెనుకబడిన వారు వైశ్యులు మాత్రమేనని అన్నారు. మన సంఖ్య బలం ప్రకారం అసెంబ్లీలో ఇంకా ఉండేవాళ్లమని, మన మధ్య ఐక్యమత్యం లేకపోవడం వల్లనే చట్టసభల్లో ఉండలేకపోతున్నామని అన్నారు. రాజకీయంగా ఎదిగే వారికి అందరూ అండగా ఉండి సహాయం అందించాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నాకు టికెట్ అన్నప్పుడు... ఏ ఒక్క నాయకుడు కూడా నాకు అండగా ఆ రోజు మద్దతు ఇవ్వలేదని, మాట్లాడలేదని, దాని మూలంగా చట్టసభల్లో ఒక సీటును కోల్పోయామని అన్నారు. దానాలు చేస్తున్నాము, ఆర్థికంగా ఆదుకుంటున్నము కానీ బయటకు వచ్చి మాట్లాడలేకపోతున్నామని అన్నారు. పార్టీలకు అతీతంగా ఆర్యవైశ్యులుగా మనమందరం సహకారం చేసుకుందామని, కొత్తగా వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కావడం... నేను ఒక ఆఫీస్ ఏర్పాటు చేసుకోవడానికి నాలుగు నెలలు పట్టిందని, కొత్త కార్పొరేషన్ కాబట్టి జీవోలు రావడం అంతా సులభం కాదని, కార్పొరేషన్ కు పెద్ద ఎత్తున ఫండ్స్ తీసుకరావడానికి కృషి చేస్తా అని అన్నారు. అందరి సూచనలు, సలహాలు తీసుకొని వైశ్యుల కోసం హాస్టల్స్, కోచింగ్ సెంటర్లు, స్కాలర్షిప్ ల కోసం ప్రయత్నం చేస్తానని అన్నారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. టిఏవివివి అధ్యక్షులుగా చంద్ర ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగా శ్రీనివాస్, అదనపు ప్రధాన కార్యదర్శిగా పవన్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఐత నాగరాజు, ఇతర సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు గంప శ్రీనివాస్, చింత రాజు, బాల రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు తొగుట పోలీసుల దాడి

- పేకాట రాయుళ్లు అరెస్టు

తొగుట డిసెంబర్29( ప్రజా జ్యోతి):



పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు తొగుట పోలీసుల దాడి ఆరుగురి వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వివరాలయ ఇలా ఉన్నాయి. తొగుట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, తొగుట పోలీసులు వెళ్లి రైడ్ చేసి అరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 20,560 వేల రూపాయలు, 04 మొబైల్ ఫోన్లు, 5 మోటార్ సైకిళ్ళు మోటార్ స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. నరేళ్ళ చంద్రారెడ్డి తండ్రి నరసింహారెడ్డి, వయస్సు 32 సంవత్సరాలు, నర్మెట నారాయణ తండ్రి వెంకటయ్య, వయస్సు 56 సంవత్సరాలు. నరెడ్ల ప్రవీణ్ తండ్రి చంద్రారెడ్డి వయస్సు 31 సంవత్సరాలు. బూర శ్రీనివాస్ తండ్రి చంద్ర గౌడ్, వయస్సు 52 సంవత్సరాలు, నందవరం వెంకటేష్ గౌడ్ తండ్రి ఎల్లయ్య, వయస్సు 31 సంవత్సరాలు, చిట్టి కరుణాకర్ తండ్రి చంద్రయ్య, వయస్సు 38 సంవత్సరాలు అందరిది ఎల్లారెడ్డి పేట అని తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, తొగుట పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## మల్లన్న సాగర్ తో రైతులకు జీవనాధారం యాసంగి సాగుకు నీరు అందించాలి

- కాల్వల్లో పూడిక తీసి రైతులకు నీరు అందించాలి
- రైతులకు ఇబ్బంది చేస్తే సహించేది లేదు
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

రాయపోల్ డిసెంబర్ 29 ప్రజా జ్యోతి



మల్లన్న సాగర్ ప్రాజెక్టు తోనే రైతులకు జీవనాధారమని ప్రభుత్వం స్పందించి కాలువల్లో పూడిక తీసి యాసంగి సాగు కోసం కాల్వాల ద్వారా నీరు అందించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామం చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చంద్రం కుమారుని నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతును రాజును చేయాలని లక్ష్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టులు చేపట్టి వాటి ద్వారా కాలువలు నిర్మించి రైతులకు సాగునీరు అందించాలని లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడం సిగ్గుచేటు అన్నారు. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ ప్రాజెక్టుల ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లా రైతాంగానికి నీరు అందిస్తే సస్యశ్యామలం అవుతుందని ఆయన గుర్తు చేశారు. పక్కనే ఉన్న ప్రాజెక్టు ద్వారా నీరు అందించలేని ప్రభుత్వం మళ్లీ రైతులు నీటి కోసం బోర్లు వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాల్వల్లో పేరుకుపోయిన మట్టి పూడిక తీసి వెంటనే పంటలకు సాగునీరు అందించే విధంగా ప్రభుత్వం, అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆయన విమర్శించారు. రుణమాఫీ ఇంకా పూర్తి కాలేదని, రైతుబంధు లేకపోవడంతో రైతులు వ్యవసాయ పనుల కోసం అనేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను గాలికి వదిలేసి ఇష్ట రాజ్యాంగ వ్యవరించడంతో పేద ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టుల ద్వారా యాసంగి పంటల సాగుకు నీరు అందించాలని లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, యువజన విభాగం రాష్ట్ర నాయకులు రాజిరెడ్డి, ఇప్ప దయాకర్,మాజీ కోఆప్షన్ సభ్యులు పర్వేజ్ అహ్మద్, యూత్ నాయకులు శ్రీధర్, భార్గవ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వంద శాతం పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్29:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగిరం చేసి జిల్లాలో వందశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.ఆదివారం మరికల్ మండలంలోని అప్పంపల్లి, మరికల్ పట్టణంలోని దత్తాత్రేయ కాలనీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయి లో పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా మరికల్ మండలం అప్పంపల్లి లో సర్వే సిబ్బందితో మాట్లాడారు. మండలం మొత్తానికి సర్వే ఎంత శాతం నమోదైందని కలెక్టర్ ప్రశ్నించగా, 61 శాతం నమోదు అయినట్లు ఎంపీడీఓ కొండన్న కలెక్టర్ కు తెలిపారు. సర్వేను ఈ రెండు రోజుల్లో ఇంకా వేగంగా చేపట్టాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. అనంతరం కలెక్టర్ మరికల్ పట్టణంలోని దత్తాత్రేయ కాలనీకి వెళ్లి అక్కడ జరుగుతున్న సర్వే తీరును పరిశీలించారు. యాప్ లో ఏమైనా సమస్యలు వస్తున్నాయా అని అడిగారు. యాప్ లోని కాలంశాల ప్రకారం వివరాలను నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నెలాఖరు నాటికి వంద శాతం సర్వే పూర్తి కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సిఈఓ జ్యోతి,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేద వితంతువులు, వృద్ధ మహిళలకు నిత్యవసర సరుకులు పంపిణీ

హుస్నాబాద్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):



హుస్నాబాద్ పట్టణంలోని కేబీ కాలనీలో పాస్టర్ ప్రదీప్ కుమార్, ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా 25 మంది పేద వితంతువులు, వృద్ధ మహిళలకు నిత్యవసర సరుకులు, గిఫ్ట్ ప్యాక్ లను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవరత్నం, గడిపే సింగరి, నమిండ్ల పౌలు, డేవిడ్, పులి మణమ్మ, ప్రసాద్, పలువురు పాల్గొన్నారు.

## ఏఎంసి వైస్ చైర్మన్ బంక చందు కు ఘన సన్మానం



హుస్నాబాద్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):

హైదరాబాద్ అమిగోస్ ఐఏఎస్ ట్రైనింగ్ విద్యా సంస్థ అధినేత ముస్కు రమణ రెడ్డి ఆదివారం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందును మర్యాద పూర్వకముగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## వైభవంగా గణపతి పూజ మహోత్సవం



కొల్చారం.డిసెంబర్ 29:( ప్రజాజ్యోతి)

మండల కేంద్రమైన కొల్చారం రేణుకా మాత ఆలయ ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆదివారం నాడు రేణుక మాతా ఆలయంలో గణపతి పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన రేణుకా మాత ఆలయం లో అమ్మవారి ప్రతిష్టాపన జరిగి నాలుగు సంవత్సరాల ముగియడంతో 5 వ వార్షికోత్సవం సందర్భంగా గౌడ సంఘ సభ్యులు గ్రామ పురోహితులు శ్రీనివాస శర్మ మంత్రోచ్చారణల మధ్య గణపతి పూజ నిర్వహించారు. అనంతరం అమ్మవారికి అభిషేకం నిర్వహించి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ప్రకాష్ పంతులు గౌడ సంఘ సభ్యులు రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్,రాజా గౌడ్ , కృష్ణ గౌడ్,వెంకట్ గౌడ్,రామకిష్ట గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్,సుధాకర్ గౌడ్, రామా గౌడ్,పాపా గౌడ్, నారా గౌడ్ కృష్ణ గౌడ్,శేఖర్ గౌడ్ ,శ్రీధర్ గౌడ్ ,దుర్గాప్రసాద్ గౌడ్, ఉపేందర్ గౌడ్,రాజేందర్ గౌడ్, యాద గౌడ్, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఆర్థిక సాయం అందజేత..

**– మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా.**



**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 29:**

శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన చిన్నగారి బాలయ్య పక్షవాతం వచ్చి కాలు చెయ్యి పడిపోవడం జరిగింది,గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా తన సొంత నిధుల నుండి 5000 రూపాయలు ఆర్థిక సాయం,దొంతి గ్రామస్తుల ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు.బాధిత కుటుంబీకులు గ్రామస్తులు నవీన్ గుప్తకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం



**కల్వకుర్తి డిసెంబర్ 29( ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి మండల పరిధిలోనిమార్చాల గ్రామంలో దూదేకుల హుస్సేన్ అనారోగ్యంతో మరణించారు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 5000/– రూ ఆర్థిక సాయం మాజీ సర్పంచ్ దేశం వెంకటరెడ్డి అందజేశారు. కుటుంబానికి ఏ ఆపద వచ్చిన ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, మాజీ ఉప సర్పంచ్ మదన్ మోహన్ రావు, మాజీ ఎంపిటిసి కడల సంతోష్ మల్లేష్ , మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, కంకల శ్రీశైలం, నరేష్ గౌడ్, కుటుంబ సభ్యులు నిజాం సర్కార్ ,లాల్ మహమ్మద్ ,ఖాదర్, ఖలీల్, మైబెల్లి ,టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తిరుపతి,అంజి సురేష్,రమేష్, శ్రీనివాసులు, శ్రీకాంత్ గౌడ్, కృష్ణ,గణేష్, ఉన్నారు.

## తాత్కాలికంగా నిలిచిపోయిన ఏపీజీవీబీ బ్యాంక్ సేవలు




**నాగర్ కర్నూల్, డిసెంబర్ 29 ప్రజా జ్యోతి**

ఏపీజీవీబీ బ్యాంకు శాఖలు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం అవుతున్న నేపథ్యంలో డిసెంబర్ 28 నుండి డిసెంబర్ 31వ తేదీ వరకు బ్యాంకు లావాదేవీలు నిలిచిపోనున్నట్లు చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2025 జనవరి 01 నుంచి సేవలను పున రుద్ధరిస్తా మని, బ్రాంచ్ ల విలీనం జరిగినా ఖాతా నెంబర్లు మారవని స్పష్టం చేశారు,ఖాతాదారుల అవసరాల నిమిత్తం ఈనెల 30, 31 తేదీల్లో రూ.10,000 వరకు డ్రా చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

# విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం





**–శ్రీకృష్ణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో సుమారు 300 మందికి ఉచిత విద్య పరీక్షలు మందులు అందజేత**

**జడ్చర్ల డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

నియోజకవర్గంలో మిడ్జిల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన శ్రీకృష్ణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జడ్చర్ల వారి సహకారంతో బిగ్ టీవీ వారి సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం అయింది. ఈ శిబిరాన్ని జడ్చర్ల మార్కెట్ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి స్థానిక ఎస్సై శివ నాగేశ్వర నాయుడు స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకుల తో కలిసి ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరంలో న్యూరో ఆర్థో సంబంధిత రోగాలకు రోగాలతోపాటు కిడ్నీ సంబంధిత వ్యాధులకు బిపి షుగర్ వ్యాధులకు గాను వైద్య పరీక్షలు నిర్వహించారు ఇందులో మండలంలోని సుమారు 300 పైగా మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య పరీక్షలు చేసుకున్న వారికి అవసరమైన వారికి అక్కడే ఉచితంగా మా ముందుల అందజేశారు అవసరమైన వారికి ఆసుపత్రికి రిఫర్ చేశారు అంతకుముందు బిగ్ టీవీ జడ్చర్ల నియోజకవర్గం ఇంచార్జ్ జమీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తంగెళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి మాట్లాడుతూ మిడ్జిల్ మండల కేంద్రంలో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిమానమని ఇలాంటి శిబిరాల ద్వారా బీద ప్రజలకు ఎంతగానో ఉపశమనంగా ఉంటుందని ఇలాంటి వైద్య శిబిరాలతో ప్రజలు రోగాల పట్ల అవగాహన కలిగి ఉండడంతో పాటు ముందస్తు సమాచారంతో ప్రజలు రోగాల బారిన పడకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వీలుంటుందని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీకృష్ణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి జడ్చర్ల వారు బిగ్ టివి వారు మిడ్జిల్ మండల కేంద్రంలో శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఇలాంటి వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహిస్తూ నిరుపేదలకు అండగా నిలవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రబ్బాని, మాజీ ఎంపిటిసి గౌస్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, నాయకులు సంపత్ కుమార్, కాంగ్రెస్ శ్రేణులతో పాటు శ్రీకృష్ణ హాస్పిటల్ డైరెక్టర్ అమరేందర్ రెడ్డి,డాక్టర్లు క్రాంతి, నాగరాజు, వాణి, మిడ్జిల్ ఎస్సై శివ నాగేశ్వరనాయుడు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఈ ఎఫ్ జడ్చర్ల నూతన అధ్యక్షుడిగా కావాలి కృష్ణ మాదిగ ఏకగ్రీవ ఎన్నిక

**జడ్చర్ల : డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

మాదిగ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా కావాలి కృష్ణ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆదివారం జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్ లో మాదిగ ఉద్యోగస్తుల సమావేశంలో ఎలక్షన్ కమిషనర్ గా గుండు శ్రీనివాసరావు మాదిగ ఆధ్వర్యంలో సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు కొంగలి మోహన్ రాజు , అధ్యక్షులు కావలి కృష్ణ మాదిగ ఉపాధ్యక్షులు ఎన్ నాగయ్య, పి యాదయ్య, ప్రధాన కార్యదర్శి సి, జీవన్ మాదిగ సంయుక్త కార్యదర్శి జయ ఉత్తరయ్య, మన్యం, కోశాధికారిగా పోలే యాదయ్య మాదిగ లీగల్ అడ్వైజర్ గా ఏం లక్ష్మీనారాయణ ఈసీ మెంబర్స్ గా ఎస్ కుర్మయ మాదిగ, ఎల్ నరసింహులు మాదిగ, జి రాములు, పి నరసింహులు, ఎం నారాయణ, లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కావాలి కృష్ణ మాట్లాడుతూ మాదిగ ఉద్యోగస్తులను ఏకతాటిపై తెచ్చేందుకు నిర్విరామంగా కృషి చేస్తానని ఈసీ సభ్యులు గౌరవ అధ్యక్షులు సూచనల మేరకు ఎన్నికైన కమిటీ పని చేస్తుందని ఉద్యోగాలు సాధించుకున్న స్థలంలో భవన నిర్మాణం ఉద్యోగుల సమస్యలపై పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు జడ్చర్ల శాఖ మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా తనని ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించి ఎన్నుకున్నందుకు తోటి మిత్రులందరికీ



ధన్యవాదాలు తెలిపారు. గారు అధ్యక్షులుగా ఎన్నికైన మోహన్ రాజు సంఘం ఉన్నతికి పదివేల రూపాయలు ప్రకటించగా అధ్యక్షులు కావలి కృష్ణ పదివేల రూపాయలు ప్రధాన కార్యదర్శి జీవన్ ఐదువేల రూపాయలు రాములు 3000 రూపాయలు ఉత్తరాయ్య 3000 రూపాయలు ప్రకటించి సంఘానికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఎన్ నారాయణ మాజీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణాన పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ పుష్పలత

**జడ్చర్ల : డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి)**



జడ్చర్ల మున్సిపాలిటీలోని 14వ వార్డు సంజీవనగర్ కాలనీలో 15వ ఆర్థిక సంఘం నుండి విడుదలైన నిధులతో 4 లక్షల వ్యాయామంతో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత ప్రారంభించారు. మున్సిపాలిటీ అభివృద్ధి ఎజెండాగా ముందుకు పెట్టుకొని మున్సిపాలిటీల అవసరమైన డ్రైనేజీల నిర్మాణం తో పాటు వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని చైర్మన్ పుష్పలత అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్, జ్యోతి, ఉమాశంకర్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు వెంకటస్వామి, నాయకులు కోనేటి నరసింహులు, ఇఫ్తేఖార్, కావలి నరసింహులు, కృష్ణారెడ్డి, ఎర్ర ఆనంద్, పరమటయ్య ,జెకె నరసింహులు, శేఖర్, మురళి, శ్రీకాంత్, సత్యం, శ్రీకాంత్, మోయిన్, రమేష్, ప్రవీణ్, బాలరాజు, ప్రభు, అస్గర్, యాదమ్మ, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సెగ్మెంట్ లో గ్రామ దర్బార్ కు ఎమ్మెల్యే శ్రీకారం

- ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తా
- ప్రజా ప్రభుత్వానికి నిదర్శనంగా ప్రత్యేక గ్రామదర్బార్ కార్యక్రమం
- ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, ఎంఆర్ఓలతో ప్రజల ముందుకు
- ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



మెదక్ (ప్రజాజ్యోతి )

గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజాప్రతినిధులు ప్రజల వద్దకు వెళ్ళకుండా... క్యాంప్ కార్యాలయాల్లో నిర్వహించిన గత పాలకులు సిగ్గుపడే విధంగా... ప్రజల్లో ఎమ్మెల్యే స్వయాన వచ్చేసి వారి సమస్యలు తెలుసుకోని పరిష్కరించేందుకు సుముకంగా ఉంటుందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలోనే మెదక్ నియోజక వర్గంలో గ్రామ దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ గ్రామ దర్బార్ కార్యక్రమంలో స్వయాన జిల్లా కలెక్టర్, ఆ మండలానికి సంబంధించిన ఆర్డీఓ తో పాటు తహశీల్దార్ లు కూడా ఈ గ్రామ దర్బార్ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ గ్రామ దర్బార్ కార్యక్రమంలో ముఖ్యంగా గ్రామస్థుల సమస్యలు మరియు వారి విధివిధానాలు అదే విధంగా వారి ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి తో ఈ దర్బార్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా అధికారులు కూడా ప్రజలతో కలిసే విధంగా... ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ఈ ప్రజా దర్బార్ కార్యక్రమ ఉద్దేశ్యం అని ఆయన పేర్కొన్నారు.

# త్వరలోనే నిరుపేదల ఇంటికళ సహకారం అవుతుంది కౌన్సిలర్ చైతన్య చౌహాన్



జడ్చర్ల : డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల సొంతింటి కల అతి త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం చేయబోతుందని జడ్చర్ల మున్సిపాలిటీ 9వ వార్డ్ కౌన్సిలర్ చైతన్య చౌహాన్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంద్రమ్మ ఇండ్ల సర్వే మున్సిపాలిటీలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ ఎనిమిదో వార్డ్ రోడ్ నెంబర్ 7 లో ఇల్లు లేని నిరుపేదల కు స్థలం ఉన్న వాళ్లను వార్డు ఇన్చార్జ్ నంద కిషోర్ కృష్ణారావు సాయిబాబా తాజుద్దీన్ లతో కలిసి కౌన్సిలర్ చైతన్య చౌహాన్ పర్యవేక్షించారు ఇండ్లు లేక సొంత ఇంటి స్థలాలు ఉన్న వారిని వివరాలు చేసుకున్నారు వారి నుండి సేకరించిన వివరాలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే సొంత ఇంటి కల సహకారం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని కౌన్సిలర్ తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం 2025 నూతన సంవత్సర కేలెండర్ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కె.పి వివేకానంద..

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి )

శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర కేలెండర్ ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, కె.పి వివేకానంద సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరిస్తు వస్తున్నామని, క్యాలెండర్ లో తిధి, వార, నక్షత్రాలతో పాటు సామాన్యులకు నిత్యకృత్యాలైన అనేక విషయాలను క్యాలెండర్ లో పొందుపరచడం అందరికి ఎంతగానో ఉపయోగమౌతుందని అన్నారు తానీ బ్రాహ్మణులకు అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ తమ సంస్థ ఆరంభించిన నాటినుండి అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామని, అనేక విషయాలతో కూడిన క్యాలెండర్ లు ముద్రించి అందరికి ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద ను వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ని కలిసి 2025 సంవత్సరం నూతన క్యాలెండర్ ను అందజేశారు.



ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, రామదాసు పరశురామ శర్మ, గురజాడ రంగా రావు, ఉపాధ్యక్షులు శ్రీరామ శర్మ చక్రధారి, గద్దం రాంబాబు, కార్యదర్శులు శ్రీధరాచార్యులు, న్యాయవాది కమలాకర్, జనమంచి శశికుమార్, సాయిరాం, దుర్గానాగమోహన్, చింతపట్ల వెంకట రమణా చార్యులు, శశాంకాచార్యులు, గోవర్ధన్ రావు, దివాకర్, సూర్యనారాయణ, మహేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జాతర గోడపత్రిక ఆవిష్కరణ



జడ్చర్ల డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి)

నియోజకవర్గంలో నవాబుపేట మండల పరిధిలోని మహిమాన్విత పర్వతాపూర్ మైసమ్మ దేవత జాతర బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆదివారం దేవస్థానం పాలకవర్గ కమిటీ సభ్యులు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో ఆవిష్కరింపజేశారు. అలాగే ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవిలను బ్రహ్మోత్సవాల లో పాల్గొనాలని వారు ఆహ్వానించారు.తమ ఆహ్వానానికి ఎంపీ, ఎమ్మెల్యేలు సాను కూలంగా స్పందించారని దేవస్థానం పాలకవర్గ కమిటీ చైర్మన్ టి.జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, దేవస్థానం పాలకవర్గ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కార్మికుల,పేద ప్రజల పక్షపాతి పీజేఆర్ సూపర్ మ్యాక్స్ పరిశ్రమ ఆవరణలో పిజెఆర్ 17వ వర్ధంతి వేడుకలు..

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి )

కార్మికుల,పేద ప్రజల పక్షపాతి మాజీ మంత్రి,ఐఎన్టీయూసీ అగ్రనేత పి.జనార్ధన్ రెడ్డి ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోని వారి అడు గుజాడల్లో నడుద్దామని కార్మికులు అన్నారు. ఈ మేరకు పిజెఆర్ 17 వ వర్ధంతి పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల పారిశ్రామిక వాడలో గల సూపర్ మ్యాక్స్ పరిశ్రమ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి కార్మిక నాయకులతో పాటు, కార్మికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్మికులు మాట్లాడుతూ సాధారణ కార్మికుడి నుండి కార్మిక నాయకుడిగా, కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక నాయకుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా, సిఎల్పి నాయకులుగా ఎదిగి పేద ప్రజల, కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కార్మిక యూనియన్ల అగ్ర నేతలు పి.జే.ఆర్, నాయిని నర్సింహా రెడ్డి లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని, వారు లేని లోటు తీర్చలేనిదని ఆవేదన వ్యక్తపరిచారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్దదైన ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఐదుసార్లు



శాసనసభ్యులుగా ఎన్నికై చరిత్ర సృష్టించారన్నారు .చివరి వరకు కార్మికులకు, పేదప్రజలకు సేవ చేయడంలో ముందు ఉండేవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపర్ మాక్స్ కంపెనీ నాయకులు సురేష్, ఈశ్వర్ రెడ్డి, రాంచంద్రారెడ్డి, రాజు, గోపాల్ రెడ్డి, నాయుడు, దయాకర్, గణనాథ్, జనార్ధన్, సూర్య నారాయణ, సి.ఎచ్.శ్రీనివాస్, చంద్రశేఖర్, కార్మిక సోదర, సోదరిమణులు పాల్గొన్నారు..

# ఘనంగా పెళ్లి రోజులు జరుపుకున్న రాగాల ఆనంద్ కుమార్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి )



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం కట్ట మైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి పుట్టినరోజు మరియు పెళ్లి రోజును సతి సమేతంగా కుటుంబ సభ్యులతో ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ కట్ట మైసమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా రాష్ట్ర ప్రజల తో పాటు తమ కుటుంబానికి ఉండాలని వేడుకున్నానని అన్నారు. అదేవిధంగా మిత్రులు శ్రేయోభిలాషులు చాలామంది తన నివాసానికి వచ్చి మంచి మనసుతో తనను తన కుటుంబాన్ని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తండ్రి శ్రీరాములు, తల్లి పుష్పావతి, తమ్ముడు అజయ్ కుమార్, మరదలు ఉష తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా వడ్డెర సంఘం యూత్ అధ్యక్షులుగా మురళి....



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి)

వడ్డెర సంఘం మేడ్చల్ జిల్లా యూత్ అధ్యక్షునిగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దేవేందర్ నగర్ కు చెందిన మురళి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం జాతీయ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ వడ్డెర సంఘం రాష్ట్ర ,జాతీయ నాయకత్వం తనకు అప్పచెప్పిన బాధ్యతలను నెరవేరుస్తానని అన్నారు. మేడ్చల్ జిల్లా యూత్ అధ్యక్షునిగా జిల్లాలో వడ్డెర సంఘం నాయకులను సభ్యులను ఏకతాటిపై నడిపించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు గుంజ శ్రీనివాస్ , నగేష్ , సంఘం నాయకులు, సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ అభిషేక గణపతి పూజ హెూమం

**- కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



ఎల్బీనగర్ ప్రజాజ్యోతి

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని వీరన్న గుట్ట రామాలయంలో ఈరోజు నిర్వహించిన హనుమాన్ అభిషేక,గణపతి పూజ హెూమం కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎంత పవిత్రంగా హనుమాన్ దీక్ష పాటిస్తూ వీరన్న గుట్ట ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని హెూమం కార్యక్రమం నిర్వహించిన వారందరికీ హృదయ పూర్వక అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్షలో ఉన్న స్వాములు, కాలనీ సంక్షేమ సభ్యులు, మహిళలు మరయు బిజెపి ముఖ్య కార్యకర్తలు పాతూరి శ్రీధర్ గౌడ్ ప్రారంభ సాయి రాజు తదితరులు పాల్గొన్నారు.

## యెన్కెపల్లి గ్రామంలో అంగరంగ వైభోగంగా మహా పడిపూజ ఇరుముడి కార్యక్రమం

**- భక్తజన సంద్రంతో అయ్యప్ప నామస్మరణ మారు మ్రోగిన యెన్కెపల్లి శివ సన్నిధానం**

**- గ్రామంలో భక్తజనసులతో భక్తిశ్రద్ధలతో కన్నుల పండగ అయ్యప్ప మహా పడిపూజ**

**- ముదిగొండ సురేష్ యాదవ్ 41 రోజులు సొంత ఖర్చులతో అయ్యప్ప స్వాములకు సరుకులు పంపిణీ**



మొయినాబాద్ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):

మొయినబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలోని అయ్యప్పస్వామి మహా పడిపూజ ఘనంగా ఈ కార్యక్రమం అమ్డాపూర్ యాదయ్య కుమారులు అమ్డాపూర్ సురేష్ .సునీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమం యెన్కెపల్లి గ్రామంలో భక్తజన జనులతో భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప భజన కీర్తనలతో అలరించగా స్వామియే శరణం అయ్యప్ప అంటూ పూజా అభిషేకాలతో అయ్యప్ప స్వామి నామ స్మరణ మార్మోగింది. భక్తిశ్రద్ధలతో భక్తులు వేలాదిగా పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. భక్తి భావం అలవర్చుకోవడం వల్లే శాంతియుత సమాజం నెలకొంటుందని అయ్యప్ప స్వాముల పూజలతో సమాజానికి మేలు జరగాలని పాల్గొన్న వారంతా ఆకాంక్షించారు. అయ్యప్ప స్వాములు భక్తులు వందలాదిగా తరలివచ్చిన భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు. మహా పడిపూజలో అయ్యప్ప, భక్తజన సందోహం అశేషంగా పాల్గొన్నారు. మహా పడిపూజకి అన్నప్రసాద వితరణ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సన్నిధానం గురు స్వామి కుమ్మరి కృష్ణ గురు స్వామి. అనంతరెడ్డి గురుస్వామి. శేఖర్ గౌడ గురుస్వామి. ఆంజనేయులు ముదిరాజ్ గురు స్వామి. శ్రీశైలం యాదవ్ గురుస్వామి. సుమన్ రజాక్ గురుస్వామి. వెంకటేష్ గురుస్వామి. బిక్షపతి గురుస్వామి. మల్లేష్ యాదవ్ గురు స్వామి. మహిపాల్ యాదవ్ పేరియ స్వామి. పరమేష్ యాదవ్ స్వామి. ప్రవీణ్ యాదవ్ స్వామి. శివ యాదవ్ స్వామి. కుమ్మరి వెంకట్ స్వామి. రాజు యాదవ్ స్వామి. లడ్డు సాయి ఈ కార్యక్రమంలో తదితర అయ్యప్ప స్వాములు. గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చలిలో నిద్రిస్తున్న నిరుపేదలకు బివిఆర్ చారిటబుల్ ట్రస్ట్ దుప్పట్లను అందజేయడం అభినందనీయం...

**- బాలానగర్ ఏసిపి హనుమంతరావు...**



కూకట్ పల్లి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :

రోడ్ల పైన చలో నిద్రిస్తున్న నిరుపేదలకు బివిఆర్ చారిటబుల్ ట్రస్ట్ దుప్పట్లను అందజేయడం అభినందనీయమని బాలానగర్ ఏసిపి హనుమంతరావు అన్నారు. హెచ్ఎంటి శాతవాహన నగర్ వాకింగ్ గ్రూప్ పెద్దలు అనునిత్య సామాజిక సేవా ప్రదాత, బివిఆర్ చారిటబుల్ ట్రస్ట్ (ఫౌండర్ అండ్ చైర్మన్) బొమ్మారెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఈ చలికాలంలో హైదరాబాద్ నగరంలో ఫుట్ పాత్ మీద, విశ్రాంతి భవనాలలో, ఇతర షెల్టర్లలో చలిలో కనీసం కప్పుకోవడానికి దుప్పట్లు కూడా లేకుండా నిద్రిస్తున్నటువంటి నిరుపేదలకు ఎంతో దాతృత్వ గుణంతో శనివారం రాత్రి వెంకటరెడ్డి, వారి మిత్ర బృందం అర్ధరాత్రి వేళలో నగరమంతా తిరిగి ఆ నిరుపేదలకు దుప్పట్లు కప్పి చలికి అలమటిస్తున్న వారి పట్ల చూపిన ప్రేమాభిమానాలకు నగరంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి అతిథులుగా బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, సురేందర్ రెడ్డి, వాకింగ్ గ్రూప్ సభ్యులు రాధాకృష్ణ, వాకింగ్ గ్రూప్ ప్రెసిడెంట్ రామ్మోహన్ రావు, జగన్మోహన్ రావు, హనుమంతరావు, బి.వి.ఆర్ యూత్ ప్రెసిడెంట్ శ్యామ్, ఇతర వాకింగ్ గ్రూప్ సభ్యులు, బీవీఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బండారి దయానంద్ యాదవ్ కు ఉద్యోగపతి అవార్డు-24 ప్రదానం




ముషీరాబాద్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :

ప్రముఖ పారిశ్రామిక వేత్త, ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీ (ఎస్.డీ.ఎస్.ఎం.సీ) గ్రూప్ ఆఫ్ చైర్మన్ బండారి దయానంద్ యాదవ్ కు ఉద్యోగపతి అవార్డు-24ను తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఈ.పురుషోత్తం ముఖ్య అతిథిగా విచ్చేసి శాలువా జ్ఞాపిక పూలమాలతో ఘనంగా సన్మానించారు. ప్రపంచ వ్యాపారవేత్త రతన్ టాటా 86వ జయంతి పురస్కరించుకొని తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ సరస్వత పరిషత్తులో ఏర్పాటు చేసిన ఉత్సవాలను పురస్కరించుకొని ఈ అవార్డును ప్రధానం చేశారు. సమాజంలోని నిరుపేదలకు విద్య కోసం స్కాలర్షిప్పు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఆకలితో ఉన్నవారికి ఆహారం, అందజేసి ఎన్నో సంవత్సరాలు ద్వారా అవార్డులు ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, డాక్టర్ రవితేజ, ఇట్టా ఉదయశ్రీ, డాక్టర్ దివ్య, శోభా తదితరులు పాల్గొని బండారి దయానంద్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేపీ వివేకానంద గౌడ్





- నీకోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు....
- అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు అని చాటిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి) డిసెంబర్ 29**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేజ్ -1 నందు నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నీకోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు అనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి మాటలే తనకు స్ఫూర్తి అని అన్నారు.నేడు మహిళలకు అందుతున్న రిజర్వేషన్లు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సాధ్యమైందని అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఎంతో దూరదృష్టితో రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించగలి గామన్నారు. మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి వారికి సముచిత స్థానం కల్పించిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఇప్పటికే దాదాపు 16 మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తూ సమాజానికి పూర్తిగా నిలిచిన అంబేద్కర్ విగ్రహ దాత మేకల నాగేష్ ను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ అవుల పావని జగన్ యాదవ్, గాజుల సుజాత, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సాంబశివారెడ్డి, బిక్షపతి, ముత్యాలు, జలగం చంద్రయ్య, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు కుంటపల్లి రమేష్, అధ్యక్షులు దాసరి మల్లేష్, ఉపాధ్యక్షులు మూరకొండ మధు, ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి దాదిమాల సూరి, దేవరాయ యాదగిరి, దేవరాయ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూరారం కాలనీ జైశ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) డిసెంబర్ 29**



పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 130 - సుభాష్ నగర్ డివిజన్ సూరారం జైశ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన జైశ్రీరామ్ నగర్ కాలనీ అభివృద్ధికై తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, సంక్షేమ సంఘం సభ్యులు అందరూ ఐకమత్యంగా ఉండి కాలనీని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి వేణు ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ ఎల్. అనిల్ కుమార్, కోశాధికారి రాము ముదిరాజ్, కార్యనిర్వాహక కార్యదర్శి సాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ యశ్వంత్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రంగారావు, మాలాద్రి, బంగారయ్య, రామకృష్ణ, ఇతర కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వైష్ణవ సేవా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిరిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) డిసెంబర్ 29**

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ గ్రామానికి చెందిన వైష్ణవ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య తిరుమల వెంకట శేషాద్రి, శ్రీ వైష్ణవ సేవా సంఘం సభ్యులు మంగవెల్లి పాండురంగాచార్యులు, మంగవెల్లి శేషాచార్యులు, శ్రీధరాచార్యులు, గిరిధరాచార్యులు, చింతపట్ల రమణాచార్యులు, నాయకులు ఉప్పల వేణుగోపాల్, కుంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా దొంతి సోమిరెడ్డి ఏకగ్రీవం



**బాలానగర్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గ పరిధి బాలానగర్ లో రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నికలు సోమవారం జరిగాయి. ఈ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మదర్ డైరీ మాజీ డైరెక్టర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతిరి సోమిరెడ్డి ని రెడ్డి సంఘం సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధ్యక్షుడిగా ఎన్నికైన దొంతి సోమిరెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు ఈ అధ్యక్ష పదవిని కట్టబెట్టినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెడ్డి కులస్తులందరినీ ఏకతాటిపై తీసుకొచ్చి వారి అభివృద్ధికి పాల్పడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఎల్లమ్మ బండ పీజేఆర్ నగర్ లో స్థానిక సమస్యలపై పర్యటించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...



**కూకట్ పల్లి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ లో డ్రైనేజీ వాటర్, మంజీర వాటర్ పొంగి రోడ్ల మీదకు వచ్చి సమస్యగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకొని వచ్చారు. కార్పొరేటర్ కాలనీ లో పర్యటించి డ్రైనేజీ సమస్య గురించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇండ్లలోని మంజీరా వాటర్ పైప్ లైన్లకు ఆన్ ఆఫ్ లివర్ అమర్చి త్రాగునీరు వృధాగా పోకుండా చూడాలని కాలనీ వాసులకు దొడ్ల వెంకటేష్ గౌడ్ సూచించారు. కార్యక్రమంలో భాస్కర్, షౌకత్ అలీ మున్నా, అగ్రవాసు, రవీందర్, ప్రభాకర్, అజామ్ తదితరులు పాల్గొన్నారు.ద

# దుర్గామాత ఆలయంలో అంగరంగ వైభవంగా లక్ష కుంకుమార్చన....

**కూకట్ పల్లి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :**

హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులోని కనకదుర్గ దేవాలయంలో ఆలయ కమిటీ, కామాక్షి బ్రాహ్మణ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో మార్గశిర బళ చతుర్దశి తిథిని పురస్కరించుకుని లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. నిజాంపేట, సమతానగర్, శ్రీనివాస్ నగర్ సహా పలు ప్రాంతాలకు చెందిన సుమారు 500 మంది సువాసినిలు ఈ కుంకుమార్చనలో పాల్గొన్నారు. దుర్గామాత అష్టోత్తర, సహస్రనామావళి నడుమ భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం అన్న ప్రసాద వితరణను చేపట్టారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వరి మారేపల్లి, కల్యాణి, వెంకటరమణి, బాలపరమేశ్వరి, అచ్యుతకుమారి, జయశ్రీ, ఛాయాదేవి, దుర్గాభవాని, పార్వతి, అనిత, గౌరి, మణి , కామాక్షి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చిరస్మరణీయుడు....

**– కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న సంస్మరణ కార్యక్రమం ఆదివారం ఫతేనగర్ డివిజన్ పరిధిలో వడ్డెర సంఘం, మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు వనభోజన కార్యక్రమంలో సంఘం సభ్యులను బండి రమేష్ అభినందించారు. ఈ మేరకు ఓబన్న జయంతి వేడుకలను జనవరిలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాగర్ కృష్ణ,జనరల్ సెక్రటరీ దశరథ, బత్తుల లచ్చన్న, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, ఆయాజ్, క్యాషియర్ రాజు ,శ్రీనివాస్ రాజు గిరి, మద్దూరి రాము తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లో వైభవంగా మైసమ్మ బోనాలు



**చేవెళ్ల డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల మండల పరిధిలోని ధర్మసాగర్ గ్రామంలో బురుజు మైసమ్మ బోనాలను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో మహిళలు అమ్మ వారికి బోనాలు సమర్పించుకున్నారు. మహిళలు బోనాలతో గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. బోనాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామస్తులు పెద్ద ఎత్తున అమ్మవారి దేవాలయం వద్దకు చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీరప్ప దేవాలయం లో ఎం.పీ. సురేశ్ శెట్కార్ ప్రత్యేక పూజలు.

**కల్హేర్.29. డిసెంబర్ ప్రజా జ్యోతి.**



సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ కల్హేర్ మండలం బీబీపేట్ గ్రామం లోని బీరప్ప ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సట్టి అమావాస్య ముగింపు సందర్భంగా ఆలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎంపీ సురేష్ పాల్గొన్నారు. పూజల అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు భూంగౌండ, కమిటీ సభ్యులు రాంగౌండ, సాయిగౌండ, అంబుగౌండ, బాల్ గౌండ, అంజుగౌండ దూదిగౌండ. ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ


**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి) డిసెంబర్ 29**



పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగద్గిరిగుట్ట పోతులూరివీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కంచాల హనుమంతు చారి, అధ్యక్షులు శ్రీరాముల శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి కర్ణకంటి మనోహర్ చారి, ఆలయ అర్చకులు మహేంద్ర చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేసోజు రాజు చారి, ఉపాధ్యక్షులు వలబోజు తిరుపతి చారి, తాటికొండ శ్రీశైలం చారి, కోశాధికారి కర్ణకంటి శివరాములు చారి, సంయుక్త కార్యదర్శి రమణాచారి, నంచర్ల సదానంద్ చారి, సభ్యులు భరత్ చారి, మధు చారి, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మూడు సాహిత్య, చారిత్రక పుస్తకాలను ఆవిష్కరించిన డీ.హెచ్.ఏ.టీ

**ముషీరాబాద్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :**




దెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(డీ.హెచ్.ఏ.టీ) 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్లో తన తాజా మూడు పుస్తకాలు డాక్టర్ మంగరి రాజేంద్ర(జింబో) రచించిన 'కోర్టు తీర్పులో సాహిత్య మెరుపులు', డా.ఎమని శివనాగిరెడ్డి రచించిన 'తెలంగాణ శిథిలాలు-వ్యథాభరిత కథనాలు', రామోజు హరగోపాల్ రచించిన 'తెలంగాణ చరిత్ర తొవ్వల్లో'లను ఎన్టిఆర్ స్టేడియంలో 'సాదిక్ అలీ స్టేజ్' వద్ద ఆదివారం విడుదల చేసింది. ఈ పుస్తకాలు తెలంగాణ సాహిత్యం, చరిత్ర, సంస్కృతిని విశదీకరిస్తూ, పాఠకుల మనసులను ఆకట్టుకునేలా రూపొందించ బడ్డాయి. డీఏటీ చైర్మన్ వేదకుమార్ మణికొండ స్వాగతం పలికి పుస్తకాల్లోని చారిత్రక అంశాలను వివరించారు. ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎస్.రఘు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ(బీఆర్ ఏయూ) వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, ప్రముఖ ఎడిటర్ కె.రామచంద్రమూర్తి హాజరయ్యారు. విశ్రాంత న్యాయమూర్తి డా.మంగరి రాజేంద్ర(జింబో), రచయితలు బీవీ భద్రగిరీష్, డా.డిఆర్.శ్యాంసుందర్ రావు, డీ.హెచ్.ఏ.టీ ట్రస్ట్ సహ సమన్వయకర్త కట్టా ప్రభాకర్ పాల్గొన్నారు.

## మాణిక్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) డిసెంబర్ 29**



బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించబడిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్ మాట్లాడుతూ సంక్షేమ సంఘాలు కాలనీలో అందరినీ కలుపుకొని కాలనీ అభివృద్ధికై పనిచేయాలన్నారు. ఇప్పటికే మాణిక్య నగర్ లో అన్ని మౌలిక వసతులను కల్పించడం జరిగిందని, రానున్న రోజుల్లో కాలనీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాణిక్య నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జయేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, నాగరాజు, ఆలయ కమిటీ అధ్యక్షుడు సురేష్, సలహాదారులు రామేశ్వర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, కాలనీ సీనియర్లు కెబిఆర్ ప్రసాద్, డి.పోచయ్య, గోపాల్ రెడ్డి, ఖలీల్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్షిప్

**– తునుజా కామేశ్వర్కు హ్యాట్రిక్ స్వర్ణాలు**
**– ట్రోఫీలు అందజేసిన జయేష్ రంజన్ ఐఏఎస్**

**ముషీరాబాద్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :**



తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్షిప్ ఘనంగా ముగిసింది. హుస్సేన్ సాగర్లో నాలుగు రోజుల పాటు అలరించిన పోటీల్లో హైదరాబాద్ ఉద్భవ్ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు అమ్మాయిలు తనుజా కామేశ్వర్, దీక్షిత కొమరవెల్లి పతకాల మోత మోగించారు. ఆదివారం ముగిసిన ఈ టోర్నీలో తనుజ మూడు స్వర్ణాలతో హ్యాట్రిక్ సాధించింది. దీక్షిత కొమరవెల్లి ఒక స్వర్ణం, రెండు రజతాలు, ఒక కాంస్యంతో అత్యధికంగా నాలుగు పతకాలు కైవసం చేసుకుంది. పోటీల మూడో రోజే విజేతలు తేలిపోవడంతో ఆఖరి రోజు ఆయా స్థానాల్లో ఎలాంటి మార్పు లేకుండా టోర్నీ పూర్తయింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్(ఐఏఎస్), సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్(ఐఏఎస్) ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా జయేష్ రంజన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు, చిన్నారుల్లో స్ఫూర్తినింపే ప్రసంగం చేశారు.

## లింగయత్ సమాజ అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి బసవేశ్వరుడు

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి) డిసెంబర్ 29**

126 – జగద్గిరిగుట్ట డివిజన్ పొలాల బస్తి నందు తెలంగాణ వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో పూజ గంగా మాతాజీ పర్యవేక్షణలో నిర్వహించిన 38వ బసవ జ్యోతి కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అన్ని మతాలు, కులాలు సమానమని, దేవుని దృష్టిలో అందరూ ఒకటేనని సమాజంలోని అసమానతలను తీవ్రంగా వ్యతిరేకించి లింగాయత్ సమాజ కృషిచేసిన మహోన్నత వ్యక్తి బసవేశ్వరుడు అని అన్నారు. అనంతరం బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు నరసింహ, పాపులు గౌడ్, జైహింద్, విఠల్, దాసు, వీరశైవ లింగాయత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దెంపే కృష్ణ, సంఘ సభ్యులు వీరయ్య స్వామి, సంజు, రన్ వీర్, బసవరాజ్, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభలో పాల్గొన్న సిహెచ్.భాస్కర్ చారి

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 29(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాలే జగన్నాథం ఆధ్వర్యంలో కొత్తపేట్ బాబు జగ్జీవన్ రావ్ భవన్ లో అఖిల భారతీయ విశ్వకర్మ మహా సభ పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిధులు ఆల్ ఇండియా అఖిలభారత విశ్వకర్మ అధ్యక్షులు వివిధ రాష్ట్రాల అధ్యక్షులు ఎంపీ ఈటల రాజేందర్,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి,కార్పొరేటర్లు రాధా ధీరథరెడ్డి,పవన్ కుమార్, అఖిలభారత విశ్వకర్మ జిల్లాల అధ్యక్షులు రాజకీయా నాయకులు అఖిల భారత విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో మన విశ్వకర్మ ముద్దు బిడ్డ గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా భాస్కర్ చారి నూతనంగా ఎన్నికైన సందర్భంగా అఖిలభారత విశ్వకర్మ రాష్ట్ర సంఘం నుంచి సన్మానించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ భాస్కర్ చారి మాట్లాడుతూ ఒక గుడి కట్టాలంటే శిల్పి పెళ్లి మంగళసూత్రం చేయాలంటే స్వర్ణకార ఇల్లు కు వడ్రంగి వ్యవసాయానికి కమ్మరి వంట పాత్రలు చేసే కంచరి ఈ సమాజంలో అన్ని కులాలకు ఉపయోగపడే పనిముట్లు అందించే విశ్వకర్మలు అవసరం ఈ సమాజ సృష్టికర్తలు పంచదాయలు ఎంతో అవసరం అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త విశ్వకర్మ బిడ్డ జయశంకర్ సార్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు విశ్వకర్మ బిడ్డ శ్రీకాంత్ ఆచారి ఈ సమాజానికి విశ్వకర్మలు ఎన్నో త్యాగాలు చేశారు కానీ గ్రామాలలో విశ్వకర్మలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు ఇవన్నీ గ్రహించి విశ్వకర్మలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి విశ్వకర్మలను ఆదుకోవాల్సిందిగ కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాసోజు శంకరమ్మ గంగాధర్ చారి కృష్ణ చారి లీగల్ అడ్వైజర్ భాస్కర్ చారి మునుగోడు శంకరాచారి సతీష్ చారి శ్రీనివాస్ చారి మహిళా నాయకురాలు జ్యోతి పట్నాల సావిత్రి భాగ్యలక్ష్మి అఖిల భారత విశ్వకర్మ సహోదరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.



## భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి డిబిఎఫ్ జిల్లా నాయకులు భీమ్ శేఖర్

**చిన్నకోడూర్ ,డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):**

భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమాన్ని డిబిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిధి సికింద్లాపూర్ గ్రామంలోని దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచార ఉద్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా నాయకులు భీమ్ శేఖర్ మాట్లాడుతూ ప్రతి మనిషికి స్వేచ్ఛ, సమానత్వం సౌదరభావం, విద్య, ఉపాధి, సమస్త రంగాలలో సమన్యాయన్ని, సమానత్వాన్ని రాజ్యాంగం అందించిదన్నారు. భారత రాజ్యాంగం తోనే అనేక హక్కులు కలిగి ఉన్నామన్నారు.ప్రపంచ మేధావి అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నది తప్పకుండ భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకులు మోహన్, రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత అడ్డాకుల



**డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

అడ్డాకుల మండలంలోని కందూరు అనుబంధ గ్రామమైన చౌడాయి పల్లి గ్రామానికి చెందిన సున్నపు కొండమ్మ అనారోగ్యంతో బాధ పడుతూ ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకులు, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కాటవరం శంకర్, రామ చంద్రయ్య, బాలస్వామి, కూరటి రాములు, కాషన్న, కూరటి కురుమయ్య, మన్నెంకొండ, కులపెద్దలు పాల్గొన్నారు.

## అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

**– ఏడుగురు వ్యక్తులను పట్టుకుని లారీలు జెసిబి ని సీజ్ చేసిన పోలీసులు**



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):**

అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్నా ఏడుగురు వ్యక్తులను పట్టుకుని వారి వాహనాలను టాస్క్ ఫోర్స్ పోలీసులు సీజ్ చేశారు. వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దన్నారం గ్రామ శివారులో అక్రమంగా ఎర్ర మట్టిని తరలిస్తున్నా వారిపైన జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు దాడిలు చేసి 7గురు వ్యక్తులను పట్టుకుని,2 లారీలు, 1టిప్పర్ తో పాటు 1జెసిబిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఇట్టి విషయం పైన వికారాబాద్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తే టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ని సెల్ నెంబర్ 8712670022 ద్వారా సంప్రదించాలని సూచించారు.

## శ్రీ సరస్వతీ శిశుమందిర్ లో నూతన గదుల భూమి పూజ

**పరిగి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):**

పరిగి పట్టణము లోని స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్లో శనివారం నూతన గదుల భూమి పూజాను ఉపాధ్యాక్షులు రాచూరి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించారు. పాఠశాల అవసరాల దృష్టా 2025–26 నూతన ఆరు గదుల నిర్మాణం జరుగుతుందని కే. మల్లేష్ ప్రధానాచార్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబంధకారిణిసభ్యులు ఆలూరి వెంకటేశం, ఆర్. వెంకట్రాములు, గిరిమోని గోపాల్, పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షులు ముకుంద నాగేష్, పరిగి ఖండ సంఘచాలక్ బ్రహ్మయ్య, శ్రీ పి. బాస్కర యోగి, పూర్వ విద్యార్థులు ఆచార్య – మాతాజీలు, విద్యార్థిని విద్యార్థులు, పోషకులు, హితైషులు పాల్గొన్నారు.